నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
శనివారం | డిసెంబర్ 09, 2023 | www.navatelangana.com

కలెక్టరేట్‌లో సంబురాలు



నవతెలంగాణ-కామారెడ్డి

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో రామారెడ్డి జెడ్పీటీసీ నారెడ్డి మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో టీఎన్జీవోఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో జడ్పీటీసీతో కలిసి టీఎన్జీవోఎస్ అధ్యక్షుడు నరాల వెంకటరెడ్డి తోటి సభ్యులతో కలిసి స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో టిఎన్జీవోఎస్ జిల్లా కార్యదర్శి సాయిలు, సభ్యులు సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేవైసీకోసం క్యూ



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలో గ్యాస్ కనెక్షన్ ఆఫీస్‌ల వద్ద ప్రజలు బారులు తీరారు. ఎవరి పేరుతోనైతే గ్యాస్ కనెక్షన్ ఉందో వారు ఆ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయానికి వచ్చి కేవైసీని అప్‌డేట్ చేసుకుంటున్నారు. దీనికోసం మూడు నెలల వరకు సమయం ఉంది. గ్యాస్ కనెక్షన్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం వద్ద గ్యాస్ కనెక్షన్ ఉన్న కుటుంబంలోని వ్యక్తి వరసలో నిలబడి కేవైసీ చేయించుకుంటున్నారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

- జెడ్పీ చైర్‌పర్సన్ శోభ
- సర్వసభ సమావేశానికి ఆసక్తి చూపని జెడ్పీటీసీలు
- 10 మంది జడ్పీటీసిలతో సాగిన సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-కామారెడ్డి

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ శోభ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి జెడ్పీటీసీలు పెద్దగా ఆసక్తి చూపలేదు. 22 మంది జడ్పీటీసిలు ఒక కోఆప్షన్ నెంబర్ ఉండగా, పదిమంది జెడ్పీటీసిలు కోఆప్షన్ మెంబర్‌తో ఈ సమావేశం నిర్వహించారు. హాజరైన పదిమంది జెడ్పీటీసిలలో జడ్పీ చైర్మన్‌తో కలిపి ఆరుగురు మహిళలే ఉన్నారు. ఆరు శాఖలపై మాత్రమే సమీక్ష నిర్వహించారు. మిగతా శాఖలపై సమీక్ష నామమాత్రంగా కొనసాగింది. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి అభివద్ధి పనులు చేపట్టాలని జెడ్పీ చైర్‌పర్సన్ శోభ అన్నారు. కామారెడ్డి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం చైర్‌పర్సన్ శోభ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ శోభ మాట్లాడుతూ.. బీబీపేట్, కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి, నసురుల్లాబాద్ మండలం సంఘెం, సదాశివనగర్ మండలం తిమ్మాజివాడి, భిక్కనూరు మండలం తిప్పాపూర్ ఇంగ్లీష్ మీడియం ఉచ్చతర ప్రాథమిక పాఠశాలలను ఉన్నత పాఠశాలలు మార్చడానికి జెడ్పీ పాలకవర్గం ఆమోదం తెలిపిందన్నారు. ఎనిమిదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు పెంచుటకు సభ్యులు అంగీకారం



మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ శోభ

తెలిపినట్లు పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం నిధులతో 30 గ్రామపంచాయతీ కొత్త భవనాలు నిర్మించడానికి సభ్యులు అంగీకరించారని తెలిపారు.

సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఉపాధి హామీ పథకం, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్యశాఖలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో సాయగౌడ్, జెడ్పీటీసిలు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్‌కుమార్, నగర జెడ్పీటీసి నరసింహులు, గాంధారి జెడ్పీటీసి శంకర్ నాయక్, తాడ్వాయి జెడ్పీటీసి రమాదేవి, బాన్సువాడ జెడ్పీటీసి పద్మ, బీర్కూర్ జడ్పీటీసి స్వరూప, పెద్దకొడప్‌గల్ జడ్పీటీసి చంద్రబాగ, నసురుల్లాబాద్ జెడ్పీటీసి గంగుబాయి సలావత్, బిచ్కుంద జడ్పీటీసి నాగసాయి భారతి, కోఆప్షన్‌మెంబర్ అబ్దుల్ మజీద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన పలువురు జెడ్పీటీసీలు, అధికారులు

నేటి నుంచి మహిళలకు ఉచిత బస్ సౌకర్యం



నవతెలంగాణ-బోధన్/పిట్లం

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల హామీలకు అనుగుణంగా శనివారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కొనసాగించాలని ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శనివారం మధ్యాహ్నం నుంచి బోధన్ డిపో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు, ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించబడిందని బోధన్ డిఎం శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే ధ్రువీకరించబడిన ఏదైనా ధ్రువీకరణ పత్రాన్ని కండక్టర్‌కు చూపించాలని, (ఆధార్ కార్డు, ఓటర్ ఐడి కార్డ్, పాన్ కార్డు, పాస్‌పోర్ట్ బుక్, రేషన్ కార్డ్) అంత రాష్ట్ర ప్రాంతాలకు వెళ్లే మహిళ ప్రయాణికులకు తెలంగాణ రాష్ట్ర సరిహద్దు వరకు ఉచితంగా అనుమతించబడుతుందని పేర్కొన్నారు. అక్కడి నుంచి టికెట్ ఛార్జ్ వసూలు చేయడం జరుగుతుందని డీఎం తెలిపారు. మహిళ ప్రయాణికులతో లగేజ్ 50 కేజీల పైబడి ఉంటే దానికి ఛార్జ్ వసూలు చేయబడుతుందని పేర్కొన్నారు. బస్సులో ప్రయాణించిన మహిళల సంఖ్యను ఎస్ఆర్‌లో నమోదు చేయాలని, డ్రైవర్లు వారి క్యాబిన్ వరకు ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు. మహిళలతో ఇబ్బందులు పడకుండా ఓపికతో విధులు నిర్వహించాలని సూచించారు.

పిట్లం : తెలంగాణ రాష్ట్ర మహిళలకు ఆర్టీసీ బస్సులలో నేటి నుంచి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్టు బాన్సువాడ డిపో మేనేజర్ సరితా దేవి శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, టిఎస్ ఆర్‌టిసి మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదేశానుసారం మహిళలకు పల్లె వెలుగు (ఆర్డీనరీ) ఎక్స్‌ప్రెస్ బస్‌లలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. మహిళలతో పాటు, ట్రాన్స్‌జెండర్‌లు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆమె కోరారు.

నవీపేట్ ఎస్‌బీఐ బ్యాంకులో చోరీ

నవతెలంగాణ-నవీపేట్

మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకులో పంట డబ్బులు డ్రా చేసిన రైతు ఐలాపురం నడిపి పోశెట్టి దగ్గర నుంచి ఓ మహిళ రెండు లక్షల రూపాయలు చోరీ చేయగా సిసి ఫుటేజి ఆధారంగా రికవరీ చేసినట్లు తెలిసింది. మండల కేంద్రంలోని తడగాంకు చెందిన బాధితుడు ఐలాపురం నడిపి పోశెట్టి వివరాల ప్రకారం.. పంట డబ్బులు డ్రా చేసేందుకు స్థానిక ఎస్బిఐ బ్యాంకులో రెండు లక్షలు డ్రా చేసి కొత్త పాస్ బుక్ తీసుకునే క్రమంలో గుర్తుతెలియని మహిళ డబ్బులు చోరీ చేసి వెళ్లిపోయింది. తర్వాత డబ్బులు చోరీకి గురయ్యాయని గమనించిన బాధితుడు మేనేజర్‌కు సమాచారం ఇవ్వడంతో సిసి ఫుటేజీ ద్వారా అనుమానం ఉన్న ఓ మహిళ సమాచారం తెలుసుకొని ఇంటికి వెళ్లి బెదిరించగా డబ్బులు రికవరీ అయినట్లు తెలిపారు.

జోనల్ లెవల్‌కు క్రీడలకు 150మంది విద్యార్థులు



నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఉమ్మడి జిల్లా నుంచి జోనల్ లెవెల్ క్రీడలకు 150 మంది విద్యార్థులు తరలివెళ్లారని డిస్ట్రిక్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ నాగోరావు తెలిపారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో బాన్సువాడ నుంచి 50 మంది బాలురు, కామారెడ్డి నుండి 18 మంది బాలురు, సిరికొండ, వర్ని, సుద్దపల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలల నుంచి, బోధన్, డిచ్‌పల్లి, ముదకపల్లి ఎస్టీ హాస్టల్ నుంచి 82 మంది బాలురు తరలివెళ్లారని చెప్పారు. పదవ తరగతి వరకు జూనియర్, సీనియర్ క్రీడాకారులు, 14 నుంచి 17 సంవత్సరాల వయసు గల విద్యార్థులు జోనల్ లెవెల్ క్రీడలకు వెళ్లారని, ఈనెల 9 నుంచి 11 వరకు హైదరాబాద్‌లో క్రీడలు జరగనున్నాయని తెలిపారు. తదనంతరం స్టేట్ లెవెల్ ఐటీడీఏ ఆధ్వర్యంలో 33 జిల్లాలకు చెందిన క్రీడాకారులకు భద్రాచలంలో జనవరి 4 నుంచి 6 వరకు నిర్వహిస్తారని వివరించారు. జోనల్ లెవెల్‌లో గెలుపొందిన విద్యార్థులు ఈ క్రీడల్లో పాల్గొంటారని అన్నారు. వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, క్యారమ్స్, టెన్నికాయిట్, లాంగ్‌జంప్, హైజంప్ వంటి క్రీడలు నిర్వహిస్తారని తెలిపారు. శుక్రవారం ప్రత్యేకంగా ఓ ఆర్టీసీ బస్సును మాట్లాడి క్రీడాకారులను జోనల్ లెవెల్ క్రీడలకు పంపించారు.

నా గెలుపులో యువత కష్టపడ్డారు

- ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

తన గెలుపులో యువత చాలా కష్టపడ్డారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి శుక్రవారం అన్నారు. నిజామాబాద్ రూరల్ జక్రాన్ పల్లి మండల యువజన విభాగం నాయకులు హైదరాబాదులో ఎమ్మెల్యే నివాసంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డిని కలిసి శాలువా కప్పి సన్మానించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తన గెలుపులో యువత చాలా కష్టపడ్డారని, రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో మండల యువజన విభాగం అధ్యక్షులు సోప్పారి వినోద్, రూరల్ అధ్యక్షులు ఉమ్మాజీ నరేష్, మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అభి , ఎస్టీ సెల్ అధ్యక్షుడు పిర్ సింగ్, మండల యూత్ ఉపాధ్యక్షులు మునుర్ ప్రణయ్. రాజేష్, వినోద్, సాయికుమార్ మరియు యువజన నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న యువజన విభాగం నాయకులు

కమ్మర్‌పల్లిలో భారీ చోరీ

- 37.5 తులాల బంగారం అపహరణ
- ఆధారాలు సేకరించిన క్లూస్ టీం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలో గురువారం అర్ధరాత్రి తాళం వేసిన ఇంట్లో నుండి సుమారు 37.5 తులాల బంగారు ఆభరణాలను దుండగులు ఎత్తుకెళ్లినట్లు కమ్మర్‌పల్లి ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలో పులికారం బాపురెడ్డి ఇంట్లో గురువారం అర్ధరాత్రి ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు వారి ఇంటి తాళం



పగలగొట్టి బీరువాలో నుండి సుమారు 37.5 తులాల బంగారం ఆభరణాలను దొంగలించారని తెలిపారు. శుక్రవారం బాధితుడు బాబు రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి భీంగల్ సిఐ ఏ.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు ప్రారంభించినట్లు వివరించారు. ఘటనా స్థలాన్ని క్లూస్ టీం సభ్యులు సందర్శించి ఆధారాలు సేకరించినట్లు తెలిపారు. ఘటనా స్థలాన్ని ఆర్మూర్ ఏసిపి జగదీశ్ చందర్ సందర్శించి పరిశీలించారు.

ప్రజాసమస్యలు పరిష్కరించకుంటే పోరాటాలే

- నూతన ప్రభుత్వానికి అభినందనలు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నూతన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, జిల్లాలో ఎన్నికైన ప్రజాప్రతినిధులకు సీపీఐ(ఎం) తరపున ప్రత్యేకంగా అభినందనలను తెలియజేస్తున్నట్టు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు తెలిపారు. నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ సమస్యలపైన చర్చించి ప్రభుత్వానికి వాటిని తెలియజేయాలని నిర్ణయించామన్నారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన జిల్లా శాసనసభ్యులకు, రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ పక్షాన అభినందనలు తెలిపారు. ప్రధానంగా గత ప్రభుత్వాలు ప్రజా సమస్యలను విస్మరించటం వల్ల మార్పును కోరుకున్నారని అన్నారు. నూతనంగా ఎన్నికైన ప్రభుత్వం ప్రజలకు



మాట్లాడుతున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు

ఇచ్చినటువంటి హామీలను అమలు జరపడంతో పాటు ప్రజా హక్కులను కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుటతోపాటు ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను, అదేవిధంగా మ్యానిఫెస్టోను అమలు జరపాలని కోరారు. ప్రజా సమస్యలను పరిష్కరించని యెడల కొంతకాలం వేచి చూసిన తర్వాత పోరాటాలను నిర్వహించాలని నిర్ణయించామని అన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, పల్లపు వెంకటేష్, జై.శంకర్‌గౌడ్, గంగాధర్, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన ఏజెన్సీ రద్దు

- హెచ్‌ఎంపై చర్యలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

బోర్గాం(పి) పాఠశాలలో ఈనెల 7న మండల ప్రజా పరిషత్ పాఠశాలలో 143 విద్యార్థులు పాఠశాలకు హాజరై మధ్యాహ్న భోజనం చేసిన తర్వాత 16 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై వాంతులు చేసుకున్న విషయం తెలిసిందే. అయితే ఆ మధ్యాహ్న భోజన ఏజెన్సీని రద్దు చేసి.. హెచ్‌ఎంపై చర్యలు తీసుకున్నట్టు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్‌వీ దుర్గాప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ విద్యార్థులను వెంటనే దగ్గరగా ఉండే పీహెచ్సీ డాక్టర్‌తో ప్రథమ చికిత్స అందించి తదనంతరం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు మెరుగైన వెద్యం కొరకు తరలించినట్టు డీఈవో తెలిపారు. సంబంధిత ఎంఈఓ, కాంప్లెక్స్ హెచ్‌ఎం, పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు హాస్పిటల్‌లోనే ఉన్నారని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. శుక్రవారం ఉదయానికి 12 మంది విద్యార్థులు డిస్చార్జ్ చేయగా, మిగతా నలుగురు విద్యార్థులకు సాయంత్రానికి డిశ్చార్జ్ చేస్తారని తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన ఏజెన్సీని రద్దు చేస్తూ సంబంధిత ప్రధానోపాధ్యాయునిపైన శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా పాఠశాలను సందర్శించి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, బాధ్యులైన వారిపైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

లక్ష్యం మేరకు మట్టి బ్యాగులను సిద్ధం చేయాలి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మొక్కల పెంపకానికి లక్ష్యం మేరకు మట్టి బ్యాగులను సిద్ధం చేయాలని సర్పంచ్ ఏనుగు పద్మ రాజేశ్వర్ అన్నారు. శుక్రవారం మండలంలోని హాసకొత్తూరు గ్రామంలోనీ నర్సరీని ఆమె సందర్శించి పరిశీలించారు. నర్సరీలో మొక్కలు పెంచడానికి సిద్ధం చేస్తున్న మట్టి నింపిన పాలిథిన్ బ్యాగ్స్ లను ఈ సందర్భంగా ఆమె పరిశీలించారు. ఇప్పటికే నర్సరీలో సిద్ధం చేసిన వివిధ రకాల మొక్కలను ఆమె పరిశీలించారు.అనంతరం సర్పంచ్ పద్మ రాజేశ్వర్ మాట్లాడుతూ హరితహారం లో భాగంగా గ్రామంలో నాటేందుకు నిర్దేశించిన లక్ష్యం మేరకు నర్సరీలో మొక్కలను సిద్ధం చేయాలని నర్సరీ నిర్వాహకులకు సూచించారు.మొక్కలకు సమయానికి నీటిని అందించి సంరక్షించాలన్నారు. ఎండిపోయిన, నాటుకోని మొక్కల స్థానంలో కొత్త మొక్కలను పెంచాలని సూచించారు.



నర్సరీని సందర్శిస్తున్న సర్పంచ్

కట్టుదిట్టమైన భద్రతతో సీఐఎల్‌కు ఈవీఎంల తరలింపు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/కామారెడ్డి

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్ నుంచి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను శుక్రవారం కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల నడుమ ఈసిఐఎల్ ఫ్యాక్టరీకి తరలించారు. జిల్లాలో ఇటీవల నిర్వహించిన శాసనసభ ఎన్నికల సందర్భంగా మాక్ పోలింగ్, పోలింగ్ సమయాల్లో సాంకేతిక సమస్యలు తలెత్తిన కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వివి ప్యాట్‌లను మరమ్మతుల కోసం ప్రత్యేక వాహనంలో హైదరాబాద్‌లోని ఈసీఐఎల్‌కు తరలించారు. ఈవీఎంల తరలింపు ప్రక్రియను జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి పర్యవేక్షించారు. ముందుగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ తెరిచి, సాంకేతిక సమస్యలు తలెత్తిన ఓటింగ్ యంత్రాలను ప్రత్యేక వాహనంలోకి చేర్చారు. వాహనం హైదరాబాద్ వెళ్తున్న క్రమాన్ని సైతం జిపిఆర్ఎస్ ద్వారా పర్యవేక్షించారు. మార్గ



నిజామాబాద్‌సిటీ : డీసీఎంలో ఈవీఎంల తరలింపు

మధ్యంలో ఎక్కడ కూడా ఆగకుండా నేరుగా ఈసీఐఎల్ ఫ్యాక్టరీకి ఈవీఎంలతో కూడిన వాహనం చేరుకునేలా చర్యలు తీసుకున్నారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం అధికారులు పవన్, సాత్విక్, సంతోష్, జితేందర్ తదితరులు ఉన్నారు.

కామారెడ్డి : పనిచేయని కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వివి ప్యాడ్ యంత్రాలను శుక్రవారం ఈసీఐసి హైదరాబాద్‌కు పంపినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



కామారెడ్డి : తరలింపును పరిశీలిస్తున్న కలెక్టర్

తెలిపారు. శుక్రవారం ఆయన కామారెడ్డిలోని స్ట్రాంగ్ రూమును, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీ లించారు. ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్‌రూమ్‌కు తాళం వేసి సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

పట్టణంలో ఫ్రైడే డ్రైడే



ఫ్రైడే డ్రై డే కార్యక్రమం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని వివిధ కాలనీల్లో ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రైడే కార్యక్రమాన్ని పట్టణ ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఇంటింటికి వెళ్లి నీటి నిల్వలను తొలగించారు. మన ఇంట్లో ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు ఉన్నట్లయితే అందులో దోమలు గుడ్లు పెట్టి డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, వంటి వ్యాధులు సంభవించే ప్రమాదం ఉంది. కాబట్టి ప్రతివారు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి. అలాగే పాత టైర్లు, పాత కూలర్లు, కొబ్బరి చిప్పలు, ఇతర పాత వస్తువులను ఎప్పటికప్పుడు తొలగించాలి. కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్ర సిబ్బంది అనురాధ, కమల, రాజవ్వ, స్వాతి, విజయశ్రీ, ఆశలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సబ్ యూనిట్ అధికారి సాయి , పట్టణ పర్యవేక్షకుడు చంద్రశేఖర్ పర్యవేక్షించారు.

బడి బయట పిల్లల వివరాలు సేకరణ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ సమగ్ర శిక్ష హైదరాబాద్ తెలంగాణ ఉత్తర్వులు ప్రకారం బడి బయట పిల్లలు 2024-25 (అవుట్ ఆఫ్ స్కూల్ చిల్డ్రన్) వివరాల సేకరణకు సంబంధించిన సర్వే నిజామాబాద్ జిల్లాలో నిర్వహిస్తున్నారు. ఈ సర్వేలో 6 నుండి 14 సంవత్సరాలు, 15 నుండి 19 సంవత్సరాల విద్యార్థులను ఈనెల 11 నుండి 2024 జనవరి 10 వరకు నిర్వహిస్తారని తెలిపారు. మండల స్థాయిలో మండల విద్యాశాఖాధికారులు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, సిఆర్పిలు, ఐఈఆర్పిలు, డిఎల్ఎంటి, ఓఎస్సి విద్యార్థులను గుర్తించి వారి వివరాలను జిల్లా స్థాయికి పంపి PRABHAND PORTAL వెబ్ సైట్‌లో అప్లోడ్ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్‌వి దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

నూతన తెలంగాణ ప్రభుత్వానికి శుభాకాంక్షలు

• నిజామాబాద్ జిల్లా ఉద్యోగ జేఏసీ



నవతెలంగాణ-కంఠేశ్వర్

నూతన తెలంగాణ ప్రభుత్వానికి శుభాకాంక్షలు అని నిజామాబాద్ జిల్లా ఉద్యోగ జేఏసీ నాయకులు అన్నారు. శుక్రవారం ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ అలుక కిషన్ అధ్యక్షతన నూతన కలెక్టర్ కార్యాలయ ఆవరణలో రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన సంద ర్భంగా జిల్లా ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. అనంతరం కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి నూతనంగా ఏర్పాటు అయిన ప్రభుత్వానికి ఉద్యోగులందరం సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్ టీఎన్జీవోఎస్ జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ టీజీవో ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి టిజీవో జిల్లా అధ్యక్షులు సంఘం అమృత్ కుమార్, కార్యదర్శి హనుమంత్ రెడ్డి, టీఎన్జీవో సహాధ్యక్షులు చిట్టి నారాయణ రెడ్డి, సలహాదారులు ఆకుల ప్రసాద్, టీఎన్జీవో కేంద్ర సంఘం కార్యదర్శి పోల శ్రీనివాస్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రవీందర్, కార్యదర్శి బోజ గౌడ్, క్లాస్ ఫోర్ ఉద్యోగుల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాంజీ, గొండస్వామి, డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కిషోర్, టిఎన్జీవో, టీజీవో అన్ని శాఖల ఫోరమ్, జిల్లా కార్యవర్గ సభ్యులు, అన్ని శాఖల ఉద్యోగులు మహిళా ఉద్యోగ సోదరీమణులు అధిక సంఖ్యలో సంబరాల్లో పాల్గొన్నారు.

దళిత మహిళను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

• కేవీపీఎస్

నవతెలంగాణ-కంఠేశ్వర్



మాట్లాడుతున్న కేవీపీఎస్ నాయకులు

దళిత మహిళను దారుణంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ గంగా ధర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కెవిపియస్ జిల్లా భవనం లో విలేకరుల సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ గంగాధర్, జిల్లా అధ్యక్షుడు మల్యాల సుమన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నల్లగొండ మండలం వెలుగుపల్లి గ్రామానికి చెందిన వల్లందాసు మంజుల (35) దళిత వివాహిత మహిళను అత్యంత దారుణంగా చున్నీతో ఉరిపెట్టి కొట్టి చంపారు. దళిత మహిళలపై అత్యంత దారుణ ఘటనలు జరుగుతున్నాయని, నిందితులు యేథేచ్ఛగా తిరుగుతున్నారని, ప్రభుత్వాలు కఠినమైన శిక్షలు విధించాలని దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నిందితులపైన హత్య, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, మంజుల కుటుంబానికి 20లక్షల పరిహారం ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, మూడు ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక డిఎస్పి సమగ్రంగా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు.

ప్రతిష్టాత్మకమైన అవార్డులు పొందిన వారికి సన్మానం

నవతెలంగాణ-కంఠేశ్వర్

అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంతో ఏదేనీ రంగంలో ప్రతిష్టాత్మకమైన అవార్డులు పొందిన వికలాంగ విద్యార్థులు, వికలాంగ ఉద్యోగులు, వికలాంగుల కోసం పాటు పడిన స్వచ్ఛంద సంస్థలు, అసోసియేషన్లు, వికలాంగుల కోసం పాటు పడుతున్న ఏదేనీ సంస్థలు, వికలాంగుల కోసం సాంకేతికంగా పాటుపడిన వారిని రాష్ట్ర స్థాయిలో సన్మానించుటకు సంకల్పించడం జరిగిందని జిల్లా సంక్షేమ అధికారి, మహిళ, శిశు, దివ్యాంగుల వయో వద్దుల సంక్షేమ శాఖ, నిజామాబాద్ రసుల్ బి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. కావున తెలిపిన రంగాలలో అవార్డులు పొందగోరువారు పూర్తి వివరాలతో %https://wdsc.telangana.gov.in%/ ద్రువపత్రాలతో పాటు ప్రశంశా పత్రాలను జతపరచి జిల్లా సంక్షేమ అధికారి, మహిళ, శిశు, దివ్యాంగుల వయో వద్దుల సంక్షేమ శాఖ, నిజామాబాద్ కి తేది: 10-12-2023 లోగా సమర్పించాలన్నారు. ఇతర వివరాలకు %https://wdsc.telangana.gov.in%/ ఫైల్ నందు నోటిఫికేషన్ ను గమనిచగలరు అని తెలియజేశారు.

మలేషియాలో చిక్కుకున్న వ్యక్తిని రప్పించిన ఎమ్మెల్సీ

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని యంచ గ్రామానికి చెందిన నూనె రాజు మలేషియాలో చిక్కుకోగా స్థానిక నాయకుల కోరిక మేరకు ఎమ్మెల్సీ కవిత 65 వేల ఆర్థిక సహకారం చేసి ఇండియాకు రప్పించారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు శుక్రవారం ధన్యవాదాలు తెలిపారు. ఎనిమిది నెలల క్రితం నూనె రాజు ఉపాధి నిమిత్తం మలేషియాకు వెళ్లగా ఏజెంట్ మోసం చేయడంతో ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. స్థానిక ఉపసర్పంచ్ లాలు, ఎంపీటీసీ లలిత సంజీవ్ ఎమ్మెల్సీ కవిత దష్టికి తీసుకెళ్లారు. అక్కడ ఫైన్ డబ్బులు 65వేలు చెల్లించి సహకారం అందించారు. ఇంటికి చేరుకున్న నూనె రాజు భార్య అక్షయ, కూతురు నివేదిత ఈ సందర్భంగా ఎమ్మెల్సీకి కతజ్ఞతలు తెలిపారు.



మలేషియాలో చిక్కుకున్న వ్యక్తిని రప్పించిన ఎమ్మెల్సీ కవిత

అంతా అవినీతి మయం

నేడు అంతర్జాతీయ అవినీతి నిర్మూలన దినోత్సవం

నవతెలంగాణ-ఆర్మూర్

సమాజం అవినీతి మయం అవుతుంది. లంచం ఇస్తే గాని పనులు జరగడం లేదు. అటు ప్రైవేటు రంగంలోనూ, ఇటు ప్రభుత్వ శాఖల్లోనూ అవినీతిపరుల చేతులు తడప నిదే పనులు ముందుకు సాగటంలేదు. ఇక రాజకీయా ల్లోనైతే అవినీతి విచ్చలవిడిగా విలయతాండవం చేస్తుంది. ఇందుకు తాజాగా ఇటీవల జరిగిన ఎన్నికల్లోనూ రాజకీయ నాయకుల ప్రలోభాలు... వెదజల్లిన డబ్బే కాకుండా అక్రమ నిర్మాణాలే తాజాగా వెలుగులోకి వస్తున్నాయి. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సేవలు అందించాల్సిన క్రమంలో బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్నామనే విషయాన్ని మరిచి ప్రవర్తిస్తున్నారని, లంచగొండితనం, అవినీతి, విధుల పట్ల నిర్లక్ష్యం మచ్చతెస్తున్నాయి. నేడు అంతర్జాతీయ అవినీతి నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని నవతెలంగాణ ప్రత్యేక కథనం.

ప్రభుత్వ శాఖల్లో విచ్చల విడిగా పింఛన్లు మొదలుకొని టెండర్లు అవినీతి అధికారుల చేతులు తడిపితే కానీ ఫైలు ముందుకు కదలని పరిస్థితి. ముఖ్యంగా రెవెన్యూ, రవాణా, పోలీస్, విద్య, వైద్య, ఆరోగ్య, విద్యుత్, ట్రెజరీ లాంటి శాఖల్లో అవినీతి పే చ్చులూరుతుంది. తోటిఉద్యోగుల పదోన్నతుల విషయంలోనూ చేతివాటం చూపుతున్నారు. పనికి ఒక రేటు, ఫైలుకు ఒక రేటు, టెండర్‌కు మరొక రేటు పెట్టుకుంటూ లంచాలకు పాల్పడుతున్నారు. అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో నిరంతరం దాడులు కొనసాగుతున్న ఎలాంటి మార్పు రావడం లేదు. అవినీతి నిరోధకశాఖ అధికారులు వరుస దాడులు చేస్తున్నప్పటికీ వారిలో మార్పు రావడం లేదు.

లంచం తెచ్చిన విషాదం..

2017 జనవరి నెలలో 25వేలు లంచం తీసుకుంటూ ఏసిబికి చిక్కిన నిజామాబాద్ మున్సిపల్ ఇంజనీరు వెంకటేశ్వర్లు ఐదంతస్తుల భవనం నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. కాగా ఈ సంఘటన తీవ్ర విషాదాన్ని నింపింది.



అవగాహన పెరగాలి...

అవినీతి నిర్మూలనలో కీలకపాత్ర పోషించే ఏసీబీ శాఖపై సాధారణ ప్రజల్లో మరింత అవగాహన పెంచాలి. ఎలాంటి పనికైనా సరే ప్రభుత్వం అధికారులకు డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అవినీతికి పాల్పడే అధికారులపై చర్యలు కఠినతరం చేస్తే ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేయచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

గత కొన్ని సంవత్సరాల నుండి ఉమ్మడి జిల్లాల్లో...

2015లో అవినీతి నిరోధక శాఖ అధికారులు మొత్తం 15 కేసులు నమోదుచేసి అవినీతి పరులను జైలుకు పంపారు. 2016 ఫిబ్రవరి నెలలో కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఇంజనీరింగ్ విభాగంలో సీనియర్ అసి స్టెంట్ మల్లికార్జున్‌రెడ్డి లంచం తీసుకుంటుండగా పట్టుకు న్నారు. 2017లో ఆర్మూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంపై అప్పటి ఏసిబి డిఎస్పి నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. 2018 జనవరి నెలలో ఆర్మూర్ రెవెన్యూ డివిజనల్ అధికారిగా పనిచేసిన బాలే శ్రీనివాస్ వాటర్ ప్లాంట్ యజమాని నుండి డబ్బులు డిమాండ్ చేస్తూ ఏసీ బీ వాళ్లకు చిక్కారు. ఇదే సంవత్సరం ఒక లక్ష పది వేలు తీసుకుంటూ అదిలాబాద్ మార్కెటింగ్ శాఖ ఇంజనీర్ విభాగం డి ఈ రవీందర్‌ను జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్క్ వద్ద పట్టుకున్నారు. ఈయన స్వస్థలం నిజామాబాద్ కావడంతో ఇక్కడే డబ్బులు ఇవ్వా లని చెప్పడంతో వల పన్ని పట్టుకున్నారు. ఇదే సంవత్సరం బాల్కొండ పంచా యతీ కార్యదర్శి ఏసీబీకి చిక్కారు. 2019 మార్చి 27న బోధన్ మున్సిపాలిటీలో అపాయిం ట్మెంట్‌కోసం 30వే లు డిమాండ్ చేసిన సానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఏసిబికి పట్టుబ డ్డారు. జూన్ 13న కామారెడ్డి జిల్లాలోని పెద్దకొడప్‌గల్ మండలంలోని బేగంపూర్ వీఆర్‌ఏ శంకర్ వ్యవసాయ భూమి పట్టా కోసం 8వేలు లంచం తీసుకుంటూ పట్టుబ డ్డారు. ఇదే నెల 19న జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ గూంపన్‌పల్లికి చెందిన వ్యక్తి కల్లు అమ్మకానికి సంబంధించి కేసు నమోదు కాకుండా ఉండేం దుకు డబ్బులు డిమాండ్ చేస్తూ పట్టుబడ్డారు. 2020లో కామారెడ్డి పట్టణ సిఐ, బాన్సువాడ రూరల్ సిఐ, బోధన్ రూరల్ సిఐ ఏసీబీ వలలో పడ్డారు. ఈ ముగ్గురు అధికా రులది ఒకే బ్యాచ్ కావడం గమనార్హం. గత సంవత్సరం ఆర్మూర్ పట్టణం లోని పెర్కిట్ ఐసిడిఎస్ కార్యాలయ ఇంచార్జ్ పిడి, సిడిపి ఓ ఝాన్సీ లక్ష్మి, డాటా ఎంట్రీ ఆపరే టర్లను ఎసిబి డిఎస్పి అధికారులు పట్టుకున్నారు. కారుకు సంబంధించి నెలకు 33 వేల చొప్పున అద్దెకు ఇచ్చారు. 8 నెలల కిరాయి డబ్బు ల బిల్లు మంజూరుకోసం లంచం డిమాండ్ చేస్తూ ఏసీబీ అధికారులకు చిక్కారు. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండ లంలోని అన్నారం గ్రామానికి చెందిన రైతు నుండి భూమి పట్టాలు పేరు మార్పిడి కోసం ఇంచార్జ్ తహసీల్దార్ మాన స, ధరణి ఆపరేటర్ లక్ష్మణ్‌ను తహసీల్దార్ చాంబర్లో 4000 లంచం ఇస్తుండగా జిల్లా ఏసీబీ డిఎస్పి ఆనంద్ కుమార్‌రెడ్డి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని కేసు నమోదు చేశారు.

ఈ సంవత్సరం...

తెలంగాణ యూనివర్సిటీలో ఏసీబీ దాడులు తీవ్ర కలవరం రేపాయి. ఆరోనెలలో జిల్లాకేంద్రంలోని రైతుభూ మి సరిహద్దు ధ్రువపత్రం ఇవ్వడానికి 10వేలు లంచం తీసుకుంటూ జిల్లా కేంద్రంలోని భూమి కొలతల రికార్డుల కార్యాలయ ఏడి శ్యాంసుందర్‌రెడ్డి ఏసీబీకి పట్టుబడ్డారు. ఆదాయానికి మించి ఆస్తి కేసు నమోదు చేశారు. ఫర్టిలైజర్ పెస్టిసైడ్ షాపు లైసెన్స్ రెన్యువల్ కోసం బిచ్కుంద మండల వ్యవసాయ అధికారి 20వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. పదవ నెలలో జిల్లా కేంద్రంలోని దక్షిణ మండల కార్యాలయ ఆర్ఐ రాజు ప్రైవేటు వ్యక్తి మంత్రి హరీష్ కుమార్‌తో కలిసి భూమి విషయంలో 8వేలు లంచం తీసుకుంటుండగా ఆధ్వర్యంలో పట్టుకొని కరీంనగర్ ఏసీబీ కోర్టుకు రిమాండ్ చేశారు. ఇదేనెలలో జిల్లా కేంద్రంలోని కోనేటి విజయ్ కుమార్ తన కారును జిల్లా కలెక్టరేట్లోని సమాచార శాఖ కార్యాలయంలో నెలకు 33 వేల అద్దెకు ఇచ్చారు. మూడు నెలల నుండి అద్దె మంజూరుకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీరు (డిఈఐఈ) వేణి ప్రసన్న ఈయన నుండి 9వేలు లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డారు. గత నెలలో బాన్సువాడ ఇన్‌ఛార్జి సబ్ రిజిస్టర్ సతీష్ 9వేలు లంచం తీసుకుంటూ అధికారులకు చిక్కారు. ఇంచార్జ్ డిఎస్‌పి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో సిఐలు శ్రీనివాస్, నాగేష్ వెంకటేశులు పాల్గొన్నారు.

తీరు మారాలి...

లంచం తీసుకున్న కేసుల్లో అధికారులకు జైలు శిక్షలు ,జరిమానాలు కోర్టు విధించడంతో సమాజంలో ఇబ్బందికర పరిస్థితులు ఉండడంతో పాటు లంచగొండిగా ముద్ర పడుతుంది. ఇదే సమయంలో వృత్తి జీవితంపై ప్రభావం చూపుతోంది. ఆర్థిక ఇబ్బందులు ఏర్పడే అవకాశాలు ఎక్కువ. ఈ నేపథ్యంలో ప్రతి ఉద్యోగి లంచానికి దూరంగా ఉండి పని చేయాల్సిన అవసరం ఉంది. వృత్తి ధర్మాన్ని నిక్కచ్చిగా నిర్వహించి నిజాయితీతో కూడిన సేవలు అందిస్తే మంచి గుర్తింపు లభిస్తుంది. ప్రజలు, అధికారులు సైతం సహకరించాలి. ప్రభుత్వ శాఖల్లో అవినీతిని రూపుమాపేందుకు అవినీతి నిరోధక శాఖ పనిచేస్తుంది. అధికారులు ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే ప్రజలు నిర్భయంగా మాకు ఫిర్యాదు చేయాలి. ప్రతి ఉద్యోగి తాను ప్రజలకు సేవ చేస్తున్నానని భావంతోనే పని చేయాలి. లంచాల కోసం డిమాండ్ చేస్తే టోల్ ఫ్రీ నంబర్ 1064, ల్యాండ్ నంబర్ 08462237450, 9440446155 నంబర్లకు ఫోను చేయవచ్చు.

ఆనంద్ కుమార్, ఏసీబీ డిఎస్పి, నిజామాబాద్

గ్రామాలను కమ్మేసిన పొగ మంచు





నవతెలంగాణ-మోర్తాడ్

చలికాలం ప్రారంభం కావడంతో వారం రోజుల నుంచి వాతావరణం పూర్తిగా మారింది. శుక్రవారం ఉదయం మండలంలోని గ్రామాలను పొగ మంచుతో కమ్మేసింది. ఉదయం ఏడున్నర కావస్తున్నప్పటికీ పొగ మంచు తొలగిపోలేదు. ఏడున్నర కావస్తున్న వాహనదారులు మాత్రం తమ వాహనాల లైట్లు వేసుకుని ప్రయాణం కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. స్వల్ప దూరంలోనే ఉన్న ప్రజలు ఎవరూ కూడా కనిపించకుండా భారీ పొగ మంచు ఏర్పడడంతో ప్రజలు బయటకు రావడానికి సైతం ఇబ్బందులకు గురయ్యారు. భారీగా పొగ మంచు ఏర్పడడంతో ప్రజలు అవస్థలకు గురి అవుతారని, బహిరంగ ప్రదేశాలకు రావడానికి ఆసక్తి చూపలేరు. హిమాలయాలను మరిపించే విధంగా పొగమంచు దట్టంగా కమ్ముకోవడంతో గ్రామాలు పూర్తిగా మంచు మాయమయ్యాయి. రెండురోజుల నుండి వాతావరణం పూర్తిగా వర్షాలకు అనుకూలంగా ఉంటూ ఒకేసారి మారి పొగ మంచు రావడంతో ప్రజలు రోగాల బారిన పడి పవస్థితి ఏర్పడిందని, తగిన జాగ్రత్తలు తీసుకొని అత్యవసర పరిస్థితిలో బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ప్రజలు అంటున్నారు.

యధావిధిగా ప్రజావాణి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం శాసనసభ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

ఫుడ్‌పాయిజన్‌కు కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలి

• విద్యార్థి సంఘ నాయకులు



వినతి పత్రాన్ని అందజేస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఫుడ్‌పాయిజన్‌కు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యూ, ఏఐఎస్‌బి నాయకులు జన్నారపు రాజేశ్వర్, మహేష్ రెడ్డి డిమాండ్ చేశారు. నిజామాబాద్‌లోని బోర్గం(పి) ప్రైమరీ స్కూల్లో నిన్న ఫుడ్ పాయిజన్ అయి దాదాపు 16మంది విద్యార్థులు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని అన్నారు. ఫుడ్‌పాయిజన్ ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డీఈవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లాలో ఫుడ్ పాయిజన్ ఘటనలు తరచుగా జరుగుతున్నాయని, ఫుడ్‌పాయిజన్ ఘటనలు అరికట్టడంలో విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ నిర్లక్ష్యం ఉందని, నిన్న బోర్గం (పి) ఫుడ్ పాయిజన్ ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలని, విద్యాశాఖ అధికారులు ప్రతిరోజు ప్రైమరీ, హై స్కూళ్లను సందర్శించి విద్యార్థుల సమస్యలు భోజన తీరును గమనించాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు మనోజ్, రవి తేజ, రాజు, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులు ఫర్నీచర్ ఎత్తుకెళ్లడమా..

• సీపీఐ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

ప్రభుత్వ క్యాంప్ కార్యాలయాల్లో ఫర్నీచర్‌ను బీఆర్ఎస్ నాయకులు ఎత్తుకెళ్లడం ఏంటి అని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అన్నారు. శుక్రవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 10 ఏండ్లు పాలన చేసిన బీఆర్ఎస్ నాయకులు పదవులను అనుభవించి ప్రజాసమస్యలను పట్టించుకో కుండా ఉత్తిహామీలకే పరిమితమైన వీరికి ఎన్నికల్లో ప్రజలు ఓడించారని అన్నారు. గతంలో ప్రజాప్రతినిధులుగా బాధ్యతలో ఉన్న మంత్రి, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాల్లో ప్రభుత్వానికి సంబంధించిన ఫర్నీచర్ ఉంటుందని తెలిపారు. ఫర్నీచర్‌ను ఓటమిపాలైన మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రస్తుత ఎన్నికల కోడ్ ఉల్లంఘనల్లో ఉన్న ఈ సమయంలోనే కార్యకర్తలను ముందుపెట్టి ప్రభుత్వానికి సంబంధించిన ఫర్నీచర్ బీఆర్ఎస్ నాయకులు ఎత్తుకెళ్లడం సరికాదని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మంత్రుల, ఎమ్మెల్యేల క్యాంప్ ఆఫీస్‌లో ఉన్న సంపదంత ప్రభుత్వానిదేనని అన్నారు ఇప్పటికే ఎత్తుకెళ్లిన ఫర్నీచర్, ఇతర సామాగ్రిని బిఆర్ఎస్ నాయకులు తిరిగి క్యాంప్ ఆఫీసులకు పంపి తమ హుందాతనం నిలబెట్టుకోవాలని గుర్తు చేశారు. సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు పి.రంజిత్ కుమార్, బి రఘురాం, ప్రకాష్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

• టీజీవీపీ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



మాట్లాడుతున్న టీజీవీపీ నాయకులు

విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని (టిజివిపి) తెలంగాణ విద్యార్థి పరిషత్ నాయకులు అన్నారు. శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లా అధ్యక్షులు బొబ్బిలి కళ్యాణ్ మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న 5300కోట్ల ఫీజ్‌రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వ పాఠశాలలను మెరుగు పరిచి కార్పొరేట్ వ్యవస్థను అంతం చేయాలని అన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌కు సొంత పక్కాభవనాలను నిర్మించి, మౌలిక సదుపాయాలను కల్పించాలని తెలిపారు. తెలంగాణకు ఆత్మగౌరవం అయిన తెలంగాణ యూనివర్సిటీకి బాధ్యత గల వీసీ నియమించి తెలంగాణ యూనివర్సిటీని అభివృద్ధి చేసి కొత్త కోర్సులు తీసుకురావాలని అన్నారు. తెలంగాణ యూనివర్సిటీలో బిటెక్ కాలేజ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు అఖిల్, సోహెల్, మహేష్, సుజిత్, అమన్ , చందు, తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయానికి వెండి అందజేత



నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయానికి పలువురు దాతలు వెండి విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు బెజుగం చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసం శుక్రవారంను పురస్కరించుకొని తిమ్మానగర్ గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ మారెడ్డి శ్రీకర్‌రెడ్డి దంపతులు 50 గ్రాముల వెండి విరాళంగా అందజేయగా, అదే గ్రామానికి చెందిన చిలువేరి లింగయ్య 15 గ్రాముల వెండిని అందజేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా భక్తులు పాల్గొన్నారు.

ముథోల్ ఎమ్మెల్యేను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని మరాఠా నాయకులు ముథోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్‌ను జుక్కల్ బీఆర్ఎస్ మండల నాయకులు సర్పంచ్ నాగల్‌గావ్ కపిల్ పటేల్, ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు మాదారావ్ దేశాయి, లొంగన్ సదుపటేల్, చిన్నఎడ్గి శివాజీ పటేల్, కంఠాలీ జ్ఞానేశ్వర్ తదితరులు సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామారావ్ పటేల్ మాట్లాడుతూ.. మిత్రులు వచ్చి తనకు ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏజీఎం శ్రీనివాస్



బ్యాంకు నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఏజీఎం శ్రీనివాస్

- **ఏజీఎం శ్రీనివాస్**

నవతెలంగాణ-రెంజల్

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఏజీఎం శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్ నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు, విద్యార్థులు, డ్వాక్రా గ్రూపు మహిళలకు వివిధ రకాల రుణాలను అందజేయనున్నట్టు తెలిపారు. రుణాలను తీసుకున్న ఖాతాదారులు సక్రమంగా రుణాలను చెల్లిస్తే మరికొందరికి రుణాలను ఇచ్చే అవకాశం ఉందన్నారు. ప్రారంభంలో డ్వాక్రా గ్రూప్ మహిళలకు 7:30 లక్షల నుంచి 20లక్షల వరకు రుణాలను అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఖాతాదారులకు తామున్నామని, బ్యాంకు అధికారులు వారికి భరోసా కల్పించాలన్నారు. రెంజల్ మండల కేంద్రంలో 1977లో సిండికేట్ బ్యాంకును ప్రారంభించగా నేటికీ 46 సంవత్సరాలు పూర్తయిందని వారు పేర్కొన్నారు. నేడు కెనరా బ్యాంక్ 20 లక్షల కోట్ల టర్నోవర్‌లో ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు. రెంజల్ మండలం కెనరా బ్యాంకు ద్వారా 77 కోట్లు ఖాతాదారులకు రుణాలు ఇవ్వగా, మరో ఐదున్నర కోట్ల బకాయిలు మిగిలాయని, ఖాతాదారులు రుణాలు తీసుకొని సక్రమంగా చెల్లించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎమ్మెస్ రమేష్ కుమార్, బియ్యం నితీన్, బోధన్ బ్యాంకు మేనేజర్ యోగేశ్వర్, నిజామాబాద్ బ్యాంక్ మేనేజర్ రత్నాకర్, మేనేజర్ సంతోష్, పెద్దలు మాజీ జెడ్పీటీసీ జనార్ధన్‌రెడ్డి, భవన నిర్మాణ దాత నర్సారెడ్డి, సర్పంచ్ బైండ్ల రాజు, మాజీ ఎంపీటీసీ కిషోర్, గంగాగౌడ్, రఫిక్, ధనుంజయ్, గోపాల్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఇన్చార్జ్ ఏబీఎస్ భాస్కర్, సిసి శివకుమార్, మండల సమైక్య అధ్యక్షురాలు లక్ష్మి, ఖాతాదారులకు డ్వాక్రా మహిళ అధ్యక్షురాలు, సీఏలు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన గ్రామస్తులు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

సోమిర్యాగడ్ తండా గ్రామస్తులు హైదరాబాద్‌లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ నివాసంలో మర్యాదపూర్వగా కలిశారు. ఎమ్మెల్యేకు పుష్పగుచ్చంతో అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో తండా సర్పంచ్ మలోత్ లచ్చనాయక్ (గణేష్), ఉపసర్పంచ్ పాత్లోత్ ధన్‌సింగ్, ఎంపిటిసి లక్ష్మీ శ్రీను, వార్డు మెంబర్ అజ్మేర బన్సీలాల్, తండా పెద్దలు కార్బరి పీర్యా, మలోత్ హరిచంద్, గోవింద్ వసూరం, శ్రీను, సర్దార్, మోహన్, మోతిలాల్, యువకులు నగేష్ నాయక్, బలరాం, శ్రీను, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

శోకసంద్రంలో కల్వరాల్



నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని కల్వరాల్ గ్రామం శుక్రవారం శోకసంద్రంలో మునిగిపోయింది. గ్రామానికి చెందిన అంగూరి ప్రశాంత్, గుర్రపు రవి ఈ నెల 3న దుబాయ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కాగా వారి మృతదేహాలు గురువారం స్వగ్రామానికి చేరగా.. శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. వీరి అంత్యక్రియలకు వివిధ గ్రామాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. యువకులు మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు.

ప్రమాదవశాత్తు యువకుడు మృతి



నవతెలంగాణ-ఎడపల్లి

ప్రమాదవశాత్తు యువకుడు మృతిచెందాడు. వివరాలిలా ఉన్నాయి.. ఈ ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన ఆరే శేఖర్ (33) అనే యువకుడు ప్రమాదవశాత్తు ఎడపల్లి మండల కేంద్రంలోని మంగళ్‌పహాడ్ చౌరస్తా సమీపంలో ప్రమాదవశాత్తు పడిపోయి మృతి చెందాడు. అరె శేఖర్ ఓ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్నాడు. ఈ మధ్యనే ఆర్థిక పరిస్థితులు బాగాలేక మద్యానికి అలవాటు పడ్డాడు. మృతునికి తల్లిదండ్రులు తోపాటు భార్య విజయ, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

సీఎం, డిప్యూటీ సీఎంను కలిసిన కాంగ్రెస్ యువజన నాయకులు



నవతెలంగాణ-ఎడపల్లి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నియామకమైన ఎనుముల రేవంత్‌రెడ్డిని, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని మంగళ్‌పహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బండ నవీన్ గురువారం సాయంత్రం ఇరువురిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి మంత్రులకు పుష్పగుచ్చాలను అందజేశారు. కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి కృషిచేసి సుమారు 64 మంది కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను గెలిపించడంలో సీఎం రేవంత్ రెడ్డి తో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క అలాగే కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంతో కృషి చేశారని నవీన్ గుర్తు చేశారు. తొమ్మిదిన్నర ఏళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడం గర్వించదగ్గ విషయమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుపరుస్తుందని యువ నాయకులు బండ నవీన్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను బండ నవీన్ హైదరాబాదులో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేత



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-సదాశివనగర్

ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యేగా నూతనంగా ఎన్నికైన మదన్ మోహన్‌రావును కామారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మద్దెల బాగయ్య, కాంగ్రెస్ సేవాదల్ అధ్యక్షుడు బొంబోతుల లింగాగౌడ్ కలిసి మదన్‌మోహన్‌కు శుక్రవారం పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంపత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలతోనే ఉంటా



సమావేశంలో మాట్లాడుతున్న ఏనుగు రవీందర్‌రెడ్డి

- **ఏనుగు రవీందర్‌రెడ్డి**

నవతెలంగాణ-వర్ని

బాన్సువాడ నియోజకవర్గంలో ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ఓడినా ఇక్కడే ఉంటూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఏనుగు రవీందర్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో కొయ్యగుట్ట పి.అర్.ఫంక్షన్‌హాల్‌లో కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమ్మేళనంలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. 'మీరు ఎవ్వరికీ భయపడకండి మీకు అండగా నేను ఉన్నా. అధికారం మనది.. లబ్దిదారులకు సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో ఇస్తామని హామీనిచ్చారు. ఎన్నికల ప్రచారంలో పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఓటు వేయకపోతే పెన్షన్‌లు, ఇండ్ల బిల్లులు ఆగిపోతాయని బెదిరించాడని కార్యకర్తలు వాపోయారు. ప్రతి ఒక్కరికి అందాల్సిన బిల్లులు, పెన్షన్‌లు ఇప్పిస్తానని రవీందర్‌రెడ్డి హామీనిచ్చారు. బెదిరింపులకు భయపడేది లేదని కాలం చెల్లిన నాయకులకు భయపడేది లేదని తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సొసైటీ, జడ్పీటీసీ, ఎంపీపీలు అత్యధిక మెజారిటీ స్థానాలు, ఎంపీ స్థానాలు కూడా గెలిపించుకోవాలని కోరారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఒక్క ఫోన్‌కాల్‌తో మీ వెంటే ఉంటానని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరు చెప్పి నాయకులు, వారి బిల్లులు వాడుకున్నారని తెలిపారు. వాటన్నింటిని దగ్గరుండి లబ్దిదారులకు ఇప్పిస్తామని హామీనిచ్చారు. ఇక్కడే ఇల్లు కట్టుకొని అందుబాటులో ఉంటానని హామీనిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఎల్వోలతో సమ్మర్ రివిజన్ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని బిఎల్వోలతో జుక్కల్ ఎమ్మార్వో గంగాసాగర్ శుక్రవారం ప్రత్యేకంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సమ్మర్ రివిజన్ సమావేశాన్ని ఎంపీడీవో సమావేశ హాలులో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎల్వోలకు పలు సూచనలు చేశారు. మొదటగా గ్రామాలలో నూతనంగా అర్హులైన వారికి ఓటరు నమోదును ప్రారంభించాలని, చనిపోయిన వారి ఓట్లను తీసివేయాలని, అనంతరం నిరంతరంగా గ్రామాలలో ఇంటింటికి తిరిగి ఓటరు నమోదు, ఓటు హక్కు విలువలను ప్రజలకు అవగాహన చేయాలని బీఎల్వోలను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ జ్యోతి, గిర్దావర్ రామ్‌పటేల్, వివిధ గ్రామాల బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ స్పీకర్‌ను కలిసిన చందూర్ నాయకులు



మాజీ స్పీకర్‌ను కలిసిన చందూర్ నాయకులు

నవతెలంగాణ-వర్ని

బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిని శుక్రవారం చందూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు హైదరాబాద్‌లో ఆయనను మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చాలను అందజేశారు. బాన్సువాడ నుంచి గెలుపొందిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కర్లం సాయరెడ్డి, ప్యాక్స్ చైర్మన్ అశోక్ యాదవ్, సొసైటీ డైరెక్టర్ రాంరెడ్డి, సాయిలు యాదవ్, ఉప సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్, మైనార్టీలు తదితరులున్నారు.

రెంజల్‌లో పొగ మంచు



నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలో శుక్రవారం తెల్లవారుజామున పొగమంచు కప్పుకోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎదుటివారు కనబడక వాహనాలను నెమ్మదిగా నడిపించారు. ఈ పొగ మంచు వల్ల పిల్లలకు, పెద్దలకు చాలా ఇబ్బందులు కలిగాయి. ఉదయం పొగ మంచు పడడంతో చలిని భరించలేకపోతున్నారు. తెల్లవారుజామున పొగ మంచు ఏర్పడడంతో రోడ్డు కనిపించకపోవడంతో ఇబ్బందులు నెలకొన్నాయి.

మాజీ స్పీకర్ పోచారంను కలిసిన కారేగం నాయకులు

నవతెలంగాణ-వర్ని

మాజీ స్పీకర్, ప్రస్తుతం బాన్సువాడ నియోజకవర్గం ఏమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని కారేగం, లక్ష్మాపూర్, మేడిపల్లి గ్రామం బీఆర్ఎస్ నాయకులు మూడ్ అంబర్ సింగ్, దేవి సింగ్, మేడిపల్లి సర్పంచ్ రవి తదితరులు కలిశారు.

నూతన ప్రభుత్వ ఏర్పాటును స్వాగతిస్తు సంబరాలు



సంబరాలు జరుపుకుంటున్న అధికారులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

పట్టణ కేంద్రంలో టిఎన్‌జీఓస్ సెంట్రల్ యూనియన్ ఆదేశాల ప్రకారం యూనిట్ అధ్యక్షులు యల్.మహిపాల్ ఆధ్వర్యంలో నూతన ప్రభుత్వ ఏర్పాటును స్వాగతిస్తూ శుక్రవారం ఎమ్మార్వో కార్యాలయం ఎల్లారెడ్డిలో టపాసులు కాల్చి, స్వీట్స్ పంచుతూ సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి శరన్, క్యాషియర్ రవీందర్, రాజయ్య, స్వాతి, నర్సింగ్‌రావు, అరుణ్, రవి, అంజయ్య, నర్సింలు, ప్రసాద్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితాను సవరణ చేయాలి

- **ఎంపీవో బ్రహ్మం**

నవతెలంగాణ-పిట్లం

గ్రామ పంచాయతీలలో ఓటర్ జాబితాలను సవరణ చేయాలని ఎంపిఓ బ్రహ్మం అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయా పంచాయతీలలో అర్హులైన 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులను ఓటర్ జాబితాలో చేర్చాలని సూచించారు. ఓటర్ జాబితాను అప్‌డేట్‌గా పొందుపరచాలని అన్నారు. పంచాయతీల వారీగా బకాయిపడిన విద్యుత్ బిల్లులను సత్వరమే చెల్లించాలని సూచించారు. పంచాయతీల వారీగా ఏర్పాటు చేసిన నర్సరీల ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ వహించి, కృషి చేయాలని ఆయన సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీవో బ్రహ్మం

వజ్రఖండి అంగన్‌వాడీలో అక్షరాభ్యాసం



అక్షరాభ్యాసం చేయిస్తున్న అంగన్‌వాడీ టీచర్

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని వజ్రఖండి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు అక్షరభ్యాసంతో పాటు పౌష్టికాహారం అందించినట్టు అంగన్‌వాడీ టీచర్ సావిత్రి తెలిపారు. ఈ సందర్భంగా టీచర్ సావిత్రి మాట్లాడుతూ.. గ్రామంలోని నూతనంగా నమోదు చేసిన పిల్లలకు మొదటిసారిగా సెంటర్‌కు రావడంతో సంఖ్య పెరుగుదలతో పాటు వారికి అక్షరాభ్యాసం చేయనున్నట్టు వివరించారు. అదేవిధంగా అంగన్‌వాడీలో పిల్లల ఆరోగ్యంపైన నిత్యం శ్రద్ధ పెడతామని, వైద్యపరీక్షలతో పాటు టీకాలు వేస్తామన్నారు. పౌష్టికాహారం ఉపయోగాలు, గర్భిణులకు, బాలింతలకు అవగాహన కల్పించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సెంటర్ టీచర్, పిల్లల కుటుంబ సభ్యులు, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

పిటి ట్యాంక్ నిర్మాణం పనులు ప్రారంభం

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని పర్మల్ల గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం నుంచి పార్కులేషన్ ట్యాంకు నిర్మాణం పనులు జాతీయ గ్రామీణ ఉపాధి పథకంగా ప్రారంభించినట్టు ఏపీవో అన్నపూర్ణ తెలిపారు. మండలంలోని పర్మల్ల గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా పర్కులేషన్ ట్యాంక్ పూడికతీత పనులు జరుగుతున్నాయి. పనికి సుమారుగా 120 మంది కూలీలు హాజరవుతున్నారు. పర్కులేషన్ ట్యాంకు నిర్మాణం వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరికీ పని కల్పించాలనే ఉద్దేశంతో పనులు ప్రారంభించామన్నారు. ప్రతి కూలీకి పని కల్పించాలని క్షేత్ర సహాయకులకు సూచించారు. కార్యక్రమంలో క్షేత్ర సహాయకులు లక్ష్మణ్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



పిటి ట్యాంక్ నిర్మాణ పనులు ప్రారంభం

ఎమ్మెల్యేను కలిసిన జిజిహెచ్ సూపరింటెండెంట్

నవతెలంగాణ-కంఠేశ్వర్



నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్య నారాయణ గుప్తాను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమా రాజ్ శుక్రవారం కలిశారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయనను తన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ నోట్ బుక్స్ అందజేశారు. ఆయనను కలిసేవారు ఫ్లవర్ బొకేలు, శాలువాలు కాకుండా నోటుబుక్కులు అందజేస్తే వాటిని పేద విద్యార్థులకు పంపిణీ చేస్తామని చెప్పడంతో ఆమె నోట్ బుక్‌లను అందజేశారు.

నగరంలో పొగమంచు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



మిచౌంగ్ తుఫాను ప్రభావంతో బుధ, గురు వారం ఈదురు గాలులతో చల్లని వాతావరణంతో నగర ప్రజలు స్వెట్టర్లు వేసి విద్యార్థులను పాఠశాలలకు పంపించారు. నగర ప్రజలు ఇతరాత్ర పనుల నిమిత్తం బయటకు వెళ్లే సమయంలో స్వెట్టర్లు, మంకీ క్యాప్ లు ధరించి వెళ్లారు. అంతేకాకుండా శుక్రవారం ఉదయం 8 గంటల 30 నిమిషాల వరకు నగరమంత పొగ మంచుతో కప్పింది. దీనిని పలువురు నగర ప్రజలు తుఫాను ప్రభావమేనని అన్నారు.

విద్యాహక్కు చట్టం అమలు ఎప్పుడు?

- నిబంధనలు పాటించకుండా కళాశాలల, పాఠశాలల నిర్వహణ
- తూతూ మంత్రంగా తనిఖీలు
- అనుమతులు లేకుండానే
- జేఈఈ, ఐఐటి, ఎంసెట్, పోలిసెట్ నిర్వహణ
- ఫిట్నెస్ సరిగా చూడని ఆర్టిఏ అధికారులు
- తమకు సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లాలో విద్యా హక్కు చట్టాన్ని కాపాడడంలో విద్యాశాఖ అధికారులు విఫలమవుతున్నారు. విద్యాసంస్థల యాజమాన్యాలకు వంత పాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారు. విద్యాహక్కు చట్టంలోని నిబంధనలను కళాశాలలు, పాఠశాలలు పాటించడం లేదని విద్యార్థి సంఘాలు ధర్నాలో ర్యాలీలు చేసిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కామారెడ్డి జిల్లాలో ఏ ఒక్క వసతి గృహానికి అనుమతి లేదని విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. కొన్ని పాఠశాలల్లో పేరుకే పీఈటీలను పెట్టుకుని తాము ఆటలు ఆడిపిస్తున్నామని చూపెట్టడం తప్ప ఎక్కడ కూడా ఆటలు ఆడించిన ఘటనలు లేవు. ప్రాథమిక పాఠశాల అయితే విద్యార్థులను బట్టి రెండు గుంటల (250 గజాలు)పైన ఆటస్థలం ఉండాలి. ఉన్నత పాఠశాల అయితే విద్యార్థుల సంఖ్యను బట్టి ఎకరం వరకు ఆట స్థలం ఉండాలి. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఒకటి, రెండు పాఠశాలలకు మించి మిగితావాటికి క్రీడాస్థలం లేదు.

పదిమంది విద్యార్థులకు ఒక మరుగుదొడ్డి ఉండాలి

ప్రైవేటు పాఠశాలల్లో, కళాశాలలైన పదిమంది విద్యార్థులకు ఒక మరుగుదొడ్డి చొప్పున ఉండాలి, కామారెడ్డి జిల్లాలో కళాశాలలకు ఎక్కడా 10 మందికి ఒక మరుగుదొడ్డి చొప్పున లేవు. పని చేసే ఫ్యాకల్టీకి అదనంగా ప్రత్యేకంగా ఉండాలి. ప్రతి గదికి రెండు ద్వారాలు ఉండాలి ఒకటి వెళ్లేందుకు, ఇంకొకటి వచ్చేందుకు ఉండాలి. ఒకటో అంతస్తు రెండో అంతస్తు ఉంటే ఫైర్ పర్మిషన్ తప్పనిసరిగా ఉండాలి, పాఠశాల భవనం చుట్టూ అగ్నిమాపక వాహనం తిరిగేందుకు స్థలం ఉండాలి.

అర్హతలున్న ఫ్యాకల్టీనే పెట్టుకోవాలి

పాఠశాలల్లో విద్యా బోధన చేయాలంటే టెట్ క్వాలిఫై అయి ఉండాలి. శిక్షణ పొంది ఉండాలి. కళాశాలలో విద్య బోధకులుగా ఉండాలంటే నేషనల్ ఎలిజిబుల్ టెస్ట్, స్టేట్ ఎలిజబుల్ టెస్టలలో అర్హత పొంది ఉండాలి. విశాలమైన తరగతి గదులు, ఒక్కొక్క విద్యార్థికి ఎనిమిది చదరపు అడుగుల దూరం ఉండాలి. ఒక తరగతి గదిలో 40 మంది విద్యార్థులకు మించి ఉండరాదు.

ఫీజుల వసూలు ఎవరి ఇష్టం వారిదే..

విద్యార్థులకు ఫీజులు నిర్ణయించే సమయంలో యాజమాన్యం ఇష్టారీతిగా నిర్ణయిస్తూ బీద విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నాయి. దీంతో పేద విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో చదవలేక పోతున్నారు.

ప్రతి పాఠశాల కళాశాలలో ఈ గవర్నింగ్ బాడీ ఉండాలి

ఈ గవర్నింగ్ బాడీలు ఏ పాఠశాలలో కళాశాలలో కనిపించవు. విద్యా కు చట్టం ప్రకారం పాఠశాల కానీ కళాశాల కానీ పర్మిషన్ తీసుకుని సమయంలో ఇవన్నీ సబ్మిట్ చేసే అనుమతి తీసుకుంటారు. పాఠశాలల్లో ఈ గవర్నింగ్ బాడీలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యాశాఖ అధికారి, పాఠశాల ప్రిన్సిపాల్, గ్రామాల్లో అయితే గ్రామానికి సంబంధించిన వ్యక్తి, పట్టణంలో పట్టణానికి సంబంధించిన వ్యక్తి ఈ గవర్నింగ్ బాడీలో ఉంటారు. ఫీజులు పెంచాలన్న తగ్గించాలన్న ఈ బాడీలో చర్చించిన అనంతరమే నిర్ణయించడం జరగాలి. కళాశాలలో అయితే ప్రిన్సిపాల్, విద్యార్థుల తల్లిదండ్రులు డీఈఓ నోడల్ ఆఫీసర్ గ్రామ పట్టణానికి చెందిన వ్యక్తి ల ద్వారా గవర్నింగ్ బాడీని ఏర్పాటు చేయాలి. డిగ్రీలో అయితే కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రిజిస్టర్ విద్యార్థుల తల్లిదండ్రులు వీరితో కలిపి ఏర్పాటు చేస్తారు. ఈ గవర్నింగ్ బాడీ ల ద్వారానే ఫీజుల నియంత్రణ కొనసాగాలి.

వచ్చిన ఫీజులు ఎలా ఖర్చు చేయాలి..

పాఠశాల అయినా కళాశాల అయినా ఆ సంస్థకు వచ్చిన ఫీజుల్లో 50 శాతం వేతనాలకు, పదిహేను శాతం పీఎఫ్, ఈఎస్ఐ పదిహేను శాతం, పాఠశాల అభివృద్ధికి పదిహేను శాతం క్రీడా సామాగ్రికి 15 శాతం అయిదు శాతం లాభాలను యజమానులు తీసుకోవాలి. ఈ విధానం ఇప్పటివరకు ఎక్కడ జరిగిన దాఖలాలు లేవు.

పాఠశాలలకు కళాశాలలకు చెందిన బస్సులను ఆర్టిఏ అధికారులు ఫిట్నెస్ సరిగా చేయడం లేదు. ఆర్‌టీఏఅధికారులు ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులను నామమాత్రంగా తనిఖీలు చేస్తున్నారని ఇప్పటికే వాదనలు వినిపిస్తున్నాయి. బస్సులను నడిపించే డ్రైవర్‌కు కనీసం ఐదు సంవత్సరాలు అనుభవం ఉండాలి. ఆ బస్సులో ఫైర్ సిలిండర్ ప్రథమ చికిత్స కిట్టు ప్రతి బస్సుకు క్లీనర్, వీటితోపాటు కిటికీలకు గ్లాసులు బయటకు రాకుండా ఉండేందుకు ఇనుప జాలితో నిర్మించాలి, ఇలాంటి బస్సులు ప్రస్తుతం కనిపించడం లేదు. గతంలో రెండు నుంచి మూడు వరకు మాత్రమే ఉండేవిప్రతి పాఠశాలకు వంద మీటర్ల దూరం ఉండాలి



ఒక పాఠశాల ఉన్నచోట మరో పాఠశాలను ఏర్పాటు చేయడానికి వంద మీటర్ల దూరం ఉండాలి. అలాగే దగ్గరలోని పాఠశాల నుండి ఎన్‌ఓసి సర్టిఫికెట్ను నూతనంగా నిర్మించే పాఠశాల యజమాన్యం తీసుకోవాలి.

అధిక ఫీజులు వసూలు చేయడానికి

పాఠశాలలో అయినా కళాశాలైన విద్యార్థులకు వారి తరగతి పాఠ్యాంశాలనే బోధించాలి. కొన్ని విద్యాసంస్థలు లీడ్, కారుకుల్యం, క్రేటా, రేట్స్, జి, ఐఐటి వంటి వాటిని బోధిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తూ దోపిడీ చేస్తున్నారు.

కొన్ని కళాశాలలో పర్మిషన్ లేకుండా జేఈఈ, ఎంసెట్, పాలిటిషన్, ఐఐటి తదితర వాటికి శిక్షణ ఇస్తున్నారు.

విద్య హక్కు చట్టం ఎప్పుడు అమల్లోకి వచ్చింది..
దాని నిబంధనలు..

1) 1982లో ఉమ్మడి రాష్ట్రంలో విద్యాహక్కు చట్టం అమల్లోకి వచ్చింది. అమలు చేయడానికి అవసరమైన నిబంధనలు 1994లో జీవో నంబర్ 1 వచ్చింది. కేంద్ర ప్రభుత్వం 2009లో చట్టం చేసి 2010 ఏప్రిల్ ఒకటి నుంచి బాలల ఉచిత నిర్బంధ విద్య హక్కు అమలుచేస్తుంది.. 8వ తరగతి వరకు వర్తించే విద్య హక్కు చట్టం ప్రకారం 12 వ తరగతి వరకు వర్తించే ఆర్ఎంఎస్ఏ నిబంధనల ప్రకారం ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత స్థాయిలో తరగతి గదులలో విద్యార్థుల గరిష్ట సంఖ్య 30, 35, 40 గా ఉండాలి

2) జీవో నెంబర్ ఒకటి ప్రకారం పాఠశాలల ఆదాయ వ్యయాలు నిర్దేశిస్తుంది. (ఫీజుల నియంత్రణ చట్టం) 2008లో జీవో నెంబర్ 91 విడుదల చేశారు. ఈ జీవో ఫీజులను నియంత్రణ చేస్తుంది. ఇది ఎక్కడ కూడా అమలు జరగడం లేదు.

2010 జూలై 30న జీవో నెంబర్ 42 ను తీసుకొచ్చారు గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ఫీజులను ఎంత వసూలు చేయాలనేది ఈ జీవో సూచిస్తుంది. పాఠశాలల్లోని ఫీజులను గవర్నింగ్ బాడీ నిర్ణయించాలి, నిర్ధారించిన ఫీజుల కన్నా ఎక్కువ ఫీజులు తీసుకోవాల్సి వస్తే జిల్లా ఫీజుల నియంత్రణ అధికారి అనుమతి తీసుకోవాలి. ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తే చర్యలు తీసుకునే అధికారం కమిటీకి ఉంది. గ్రామీణ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు 7800, పట్టణాలలో 9000, గ్రామీణ ప్రాంత హై స్కూల్‌కు 10,800, పట్టణాల్లో 12వేలు తీసుకోవాలని జీవోలో పేర్కొన్నారు. 1,42,91 జీవోలు ఎక్కడ కూడా అమలు జరగడంలేదు. పైగా ప్రభుత్వం అమలుకు కూడా ప్రయత్నం చేయడం లేదు.

విద్యార్థి సంఘాలు అన్ని ధర్నాలు చేసిన ప్రభుత్వం మాత్రం పట్టించుకుని వాటిని ఆచరణలోకి తీసుకొస్తున్న దాఖలాలు లేవు.

ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచితే ఊరుకునేది లేదు
పిడీఎస్‌యూ రాష్ట్ర కోశాధికారి, జిల్లా అధ్యక్షుడు సురేష్

కామారెడ్డి జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు. విద్యా హక్కు చట్టానికి వ్యతిరేకంగా పాఠశాలలను నడుపుతూ ఉన్నత విద్యాశాఖ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారు. విద్యాశాఖ అధికారుల సైతం ప్రైవేట్ కార్పొరేటు శక్తులకు అమ్ముడుపోయి వారు చెప్పినట్లు చేస్తున్నారు. ఇప్పటికైనా విద్య హక్కు చట్టం అమలు అయ్యేటట్లు చూడాలి. ఫీజులను ఇష్ట రీతిగా పెంచితే ఊరుకునేది లేదని అన్నారు.

ఉపాధి, శిక్షణ అవకాశం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్), తెలంగాణ ప్రభుత్వంలోని కార్మిక ఉపాధి శిక్షణ, కర్మాగారాల శాఖ కింద రిజిస్టర్ రిక్రూట్మెంట్ ఏజెన్సీ , వివిధ దేశంలో నర్సింగ్ కోసం విదేశీ ఉద్యోగ నియామకాలను సులభతరం చేయడానికి ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తోందని నిజామాబాద్ జిల్లా ఉపాధి కల్పనా అధికారి సిరిమల్ల శ్రీనివాస్ శుక్రవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఆస్ట్రేలియా, హంగరీ, రొమానియా, కెనడ, యూకే, జెర్మనీ, జపాన్, పోలండ్, ఇతర యూరోపియన్ దేశాల వంటి అనేక అభివృద్ధి చెందిన దేశాల్లో అర్హత కలిగిన నర్సులు, ఇతర ఆరోగ్య సంరక్షణ కార్మికులకు పెద్ద డిమాండ్ ఉందని పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులకు శిక్షణ, భాష నైపుణ్యాలను అందించడానికి, విదేశీ ఉద్యోగ నియామకాలకు టామ్‌కాం ఈ దేశాల్లోని ప్రభుత్వ ప్రైవేట్ సమోదిత ఏజెన్సీలతో భాగస్వామ్యం కలిగి ఉందని తెలిపారు. పేర్కొన్న ఉద్యోగ పాత్రల కోసం దరఖాస్తు చేయడానికి, అభ్యర్థులు తప్పనిసరిగా హెూటల్ మేనేజ్‌మెంట్‌లో డిప్లొమా లేదా డిగ్రీని కలిగి ఉండాలి లేదా హెూటల్ పరిశ్రమలో ఎఫ్,బీగా అనుభవం కలిగి ఉండాలని పేర్కొన్నారు. 22 నుండి 27 సంవత్సరాల వయసు ఉండాలని, జపనీస్ భాషపై రెసిడెన్షియల్ శిక్షణ, జపాన్‌లో పని చేయడానికి అవసరమైన అదనపు వృత్తిపరమైన నైపుణ్యాలు ఎంపిక చేయబడిన అభ్యర్థులకు తరువాత అందిస్తారని తెలిపారు. పరిమిత సీట్లు ఉన్నాయని, నమోదు చేసుకోవడానికి టామ్‌కాం హెచ్‌ఆర్ మేనేజర్, 9100798204, 7893566493, 9849639539 ని సంప్రదించాలని పేర్కొన్నారు. లేదా మీ రెజ్యూమ్‌ని ప్తతీఎకశీఎఎశీఎత్రీవీటవివశ్రీఖఅస్త్రుఖఖ.స్త్రశీజ.ఱఅ లో 10 డిసెంబర్ 2023 లోగా ఇమెయిల్ చేయాలని తెలిపారు.

ఉచిత శిక్షణకు దరకస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 14న ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని సంస్థ డైరెక్టర్ సుంకం శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.బ్యూటీ పార్లర్, మగ్గం వర్క్ శిక్షణా, టైలర్ శిక్షణలు ప్రారంభం అవుతున్నాయని ఆసక్తి గల 19 నుండి 45 ఏళ్ళు నిండి నిజామాబాద్ , కామారెడ్డి జిల్లాల గ్రామీణ ప్రాంత యువతులు వచ్చి శిక్షణలో చేరల్సిందిగా తెలిపారు. శిక్షణా సమయం లో భోజనం, హాస్టల్, శిక్షణా పూర్తిగా ఉచితంగా అందచేస్తున్నామని అయన వివరించారు. శిక్షణా అనంతరం ధృవీకరణ పత్రం, టూల్ కిట్ ను అందచేస్తమని పేర్కొన్నారు. చిరునామా టిటిడిసి ట్రెజం సెంటర్ వెలుగు ఆఫీస్ పక్కన డిచ్ పల్లి మండల కేంద్రంలోని ఘన్పూర్ లో ఉంటుందని తెలిపారు.అదనపు సమాచారం కోసం ఈ ఫోన్ నెంబర్ 08461-295428కు సంప్రదించాలని సూచించారు.

పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి

- మాదిగ విద్యార్థి జిల్లా అధ్యక్షుడు గడ్డం సంపత్

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రస్తుతం జరుగుతున్న శీతకాల పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి నరేంద్ర మోడీ సర్కారు చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని మాదిగ విద్యార్థి జిల్లా అధ్యక్షుడు గడ్డం సంపత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత 30ఏళ్ల ఎస్సీ వర్గీకరణ కోసం సామాజిక ఉద్యమం జరుగుతున్నప్పటికీ న్యాయమైన అంశాన్ని ఆయా రాజకీయ పార్టీలు కేవలం ఎన్నికల లబ్ధి కోసం వాడుకుంటున్నాయని పేర్కొన్నారు. దీని వల్ల ఎస్సీలోని అనేకమైన వర్గాల వారికి ఉద్యోగ, ఉపాధి, విద్యారంగాల్లో నష్టం వాటిల్లుతుందని తెలిపారు. మాదిగల న్యాయమైన ఆకాంక్షను నెరవేరుస్తామని నరేంద్ర మోడీ చెప్పిన మాట నిలబెట్టుకోవాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. శీతాకాల సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. వెంటనే నరేంద్రమోడీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం చేయాలని కోరారు.

బ్యాగ్ ఫిల్లింగ్ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-సిరికొండ

మండలకేంద్రంలోని చిన్నవాల్గోట్, పోతున్నర్ గ్రామాల్లోని నర్సరీల్లో మొక్కల పెంపకంలో భాగంగా బ్యాగ్ ఫిల్లింగ్ పనులను ఇంచార్జి ఎంపీడీఓ లక్ష్మి ప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. కూలీలకు మొక్కల రక్షణకు జాగ్రత్తలు చర్యల గురించి వివరించారు.

యువకుడు అదృశ్యం

నవతెలంగాణ-ఇబ్రాన్‌పల్లి



మండలంలోని అర్గుల్ గ్రామానికి చెందిన అర్గుల్ శ్రీరామ్ స్వామి(27) కనిపించడంలేదని కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తిరుపతి శుక్రవారం తెలిపారు. పని మిద వెళ్తున్నాని ఇంట్లో చెప్పి కారు తీసుకుని వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. ఇంతవరకూ ఆచూకీ తెలియలేదు. దీంతో ఆయన తల్లి జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించామని ఎస్ఐ తెలిపారు.

దివ్యాంగుల సాధికారత అవార్డుల కొరకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-నస్పూర్

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అందించే రాష్ట్ర దివ్యాంగుల సాధికారత అవార్డులకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్టు స్త్రీ, శిశ, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి కె. చిన్నయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దివ్యాంగులు, దివ్యాంగుల కోసం పని చేస్తున్న సంస్థలు 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఉత్తమ ఉద్యోగి, ఉత్తమ స్వయం ఉద్యోగి, ఉత్తమ వ్యక్తిగత సామాజిక కార్యకర్త, ఉత్తమ క్రీడాకారుడు, ఉత్తమ దివ్యాంగ సాంస్కృతిక కార్యక్రమం, ఉత్తమ సంస్థ, ఉత్తమ యజమాని, ఉత్తమ శాఖ విభాగాలలో స్త్రీ, పురుషులకు వేరువేరుగా అవార్డులు ఉంటాయని తెలిపారు. అర్హులైన దివ్యాంగులు డబ్ల్యూడీఎస్‌సీ.తెలంగాణ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 14న జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా స్థాయిలో దివ్యాంగులకు ఆటల పోటీలు ఉంటాయన్నారు.

నాణ్యమైన విద్యనందించడమే గురుకులాల లక్ష్యం

నవతెలంగాణ-తాండూర్

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలు పనిచేస్తున్నాయని సంక్షేమ గురుకులాల డిప్యూటీ కార్యదర్శి డాక్టర్ డి వెంకటలక్ష్మి అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి (సీఓఈ)లో ఆదిలాబాద్ రీజియన్‌కు సంబంధించిన 17 గురుకులాల విద్యార్థుల ప్రగతిపై సమీక్షించారు. రీజియన్ పరిధిలోని గురుకులాల్లో 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్ష ఫలితాలు యూనిట్ టెస్టలలో వచ్చిన మార్కులపై సమీక్షించారు. డిప్యూటీ కార్యదర్శి వెంకట్ లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలని సూచించారు. 100 శాతం ఫలితాలు రాబట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల సమన్వయ అధికారులు సంగనభట్ల శ్రీనివాస్, పోలోజు బాలరాజు, రామల బాల భాస్కర్, ప్రిన్సిపళ్లు సైదులు, స్వర్ణలత, ప్రేమరాణి, కుమ్మరి మోహన్, వినోద్, ఊటూరి సంతోష్, శ్రీనాథ్, సంధ్యారాణి, సంగీత, పచ్చల జ్యోతి, సరిత, రమేష్ బాబు, స్వరూప, విషయ నిపుణులు కోటిచింతల మహేశ్వరరావు పాల్గొన్నారు.

ఎంజేపీ విద్యార్థికి గోల్డ్ మెడల్

నవతెలంగాణ-హాజీపూర్

హన్మకొండ జేఎన్ఎస్ స్టేడియంలో గురువారం జరిగిన ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో హాజీపూర్ మండలం గుడిపేట మహాత్మ జ్యోతిబా పూలే(ఎంజేపీ) పాఠశాల 9వ తరగతి విద్యార్థి జే. దీపక్ అండర్ -17 బాలుర విభాగం 3000 మీటర్స్‌లో ప్రతిభ కనబరచి బంగారు పతకం సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. పతకం సాధించిన విద్యార్థి, శిక్షణ ఇచ్చిన వ్యాయమ ఉపాధ్యాయుడు కొట్టె దేవేందర్‌ని ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధం, పాఠశాల అసిస్టెంట్ ప్రిన్సిపాల్ రోనాల్డ్ కిరణ్, డిప్యూటీ వార్డెన్ సందీప్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి సమన్వయంతో కృషి చేయాలి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



మాట్లాడుతున్న ఎంపీపీ గౌతమి

మండల సర్వ సర్వ సమావేశంలో జరిగిన చర్చలో ప్రస్తావనకు వచ్చిన సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఎంపీపీ అధ్యక్షరాలు లోలపు గౌతమి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. సమావేశంలో సభ్యులు చర్చించిన సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి పెట్టాలని కోరారు. మండలంలో సాగుతున్న పంటల వివరాలను మండల వ్యవసాయ అధికారిని బద్దం లావణ్య సభలో వివరించారు. చౌట్ పల్లి బీసీ హాస్టల్ వద్ద డ్రైనేజీలో విద్యుత్ స్తంభం ఉండడం వల్ల డ్రైనేజీలో మురుగునీరు నిలిచి పారిశుద్ధ్య లోపం తలెత్తుతుందని ఎంఈఓ ఆంధ్రయ్య హాస్టల్ వెల్ఫేర్ అధికారి దినేష్ సభదృష్టికి తీసుకువచ్చారు. కమ్మర్‌పల్లిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద తాగునీటి సమస్య లేదని అధికారులు తెలిపారు. మండలంలో స్వయం సహాయక సంఘాల కార్యక్రమాలను ఐకెపి ఏపిఎం కుంట గంగారెడ్డి వివరించారు. మండల కేంద్రంలో ఇటీవల కోతులు, కుక్కలు కరిసిన కేసులు సంఖ్య పెరిగిందని తగు జాగ్రత్త తీసుకోవాలని కమ్మర్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ నరసింహస్వామి తెలిపారు. సమావేశంలో కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్వీర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కాలేరు శేఖర్, ఎంపీడీవో సంతోష్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ మైలారం గంగాధర్, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు బోధన్ కమ్మ సంఘం రజతోత్సవాలు

నవతెలంగాణ-బోధన్

బోధన్ కమ్మ సంఘం స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ సంఘం రజతోత్సవాలను పెద్ద ఎత్తున డిసెంబర్ 9, 10వ తేదీలలో నిర్వహించడానికి సంఘం ప్రతినిధులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు బోధన్ కమ్మ సంఘం అధ్యక్షులు పళ్లెంపాటి శివన్నారాయణ, ప్రధాన కార్యదర్శి దావులూరి హరినాథ్‌బాబు తెలిపారు. రజతోత్సవ కార్యక్రమాలలో భాగంగా డిసెంబర్ 9వ తేదీ శనివారం రోజున ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వివిధ కార్యక్రమాలు క్రీడా పోటీలు, మహిళలకు రంగవల్లి (ముగ్గుల) పోటీలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. 10 తేదీ ఆదివారం 9 గంటల నుంచి సాయంత్రం వరకు ముఖ్య అతిథుల సందేశాలతో పాటు సమాజసేవ తదితర రంగాలలో ఉన్నత సేవలు అందించిన వారికి సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు. తదనంతరం క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు మెమొంటోల ప్రదానం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం 2:30 నిమిషాల నుంచి రాత్రి 8గంటల వరకు హైదరాబాద్ శివప్రసాద్ బృందంచే సాంస్కృతిక, సంగీత, నాట్య, మిమిక్రీ తదితర వినోద కార్యక్రమాలుంటాయని తెలిపారు.

ఒకవైపు వైద్య సేవ.. మరోవైపు ప్రజాసేవ

- పేద ప్రజలకు చేయూత
- ఆర్థిక సాయం అందించిన ప్రొఫెసర్ డాక్టర్ రామ్ సింగ్

నవతెలంగాణ-లింగంపేట్



ఆర్థికసాయం చేస్తున్న డాక్టర్ రాంసింగ్ బృందం సభ్యులు

రోగులకు ప్రాణాలు కొత్త జీవితాన్ని ఇస్తున్నారు. మరోవైపు పేదలకు సాయం చేయడంలో చేయూతను అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు ప్రొఫెసర్ డాక్టర్ రామ్ సింగ్. భవానీపేట్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన చిప్ప భాస్కర్-ప్రమీల కూతురు ప్రవళిక, చిప్ప శంకర్ శైలజ కుమార్తె భార్గవి ఇద్దరి కుటుంబాలకు శుక్రవారం ప్రొఫెసర్ డాక్టర్ రామ్‌సింగ్ పూజ హాస్పిటల్ హైదర్‌నగర్ కూకట్‌పల్లి హైదరాబాద్ బృందం సభ్యులు పెళ్లి ఖర్చులకు పదివేల రూపాయలు ఆర్థిక సాయం రెండు కుటుంబాలకు అందజేశారు. భవానీపేట్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబాలు ఇద్దరు పెండ్లీడుకొచ్చిన ఇద్దరు కుమార్తెలు ఉండడంతో పేదరికం అడ్డు వచ్చింది. ఆర్థిక స్తోమత లేక పెళ్లి చేయడానికి ముందుకు రాలేకపోయారు. ఈ విషయం ప్రొఫెసర్ డాక్టర్ రామ్‌సింగ్ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఆయన సానుకూలంగా స్పందించి మానవతా దృక్పథంతో సాయం చేయడానికి ముందుకు వచ్చారు. ఇరు కుటుంబాలకు రూ.10వేలు ఆర్థిక సాయం అందించి వారి కుటుంబాలకు భరోసానిచ్చారు. అధైర్య పడవద్దు అండగా ఉంటానని హామీనిచ్చారు. ప్రొఫెసర్ డాక్టర్ రామ్‌సింగ్ తరుపున ఒడిచార్ల కృష్ణ సంతోష్ చేతుల మీదుగా రూ.10,000 నగదును కుటుంబ సభ్యులకు అందించారు. దీంతో కుటుంబ సభ్యులు ధన్యవాదాలు చెప్పారు. ఆయన చేసిన సాయం మర్చిపోమని తెలిపారు.

ఎమ్మెల్యే కోవ లక్ష్మికి సన్మానం

నవతెలంగాణ-నార్నూర్

ఆసిఫాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి భారీ మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసానికి మండల బీఆర్ఎస్ నాయకులు వెళ్లి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. భారీ మెజారిటీతో తనను గెలిపించినందుకు ప్రజలకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. సన్మాన కార్యక్రమంలో ఎంపీపీ కనక మోతుబాయి, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ జాదవ్, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు రూపదేవ్, నాయకులు సయ్యద్ ఖాసిం, మడావి రూపదేవ్, రాథోడ్ రమేష్, జాదవ్ పరమేశ్వర్, కుమ్ర రాహుల్, కనక ప్రభాకర్, ఉప సర్పంచ్ విష్ణు, మల్కు పటేల్, మానిక్ రావ్, శశాంక్ ఉన్నారు.



గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-కుభీర్

మండలంలోని కుప్టి గ్రామానికి గత కొన్ని సంవత్సరాలుగా బస్ సౌకర్యం లేకపోవడంతో గ్రామస్తులు, ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన పవార్ రామారావు పటేల్ ఎన్నికల సందర్భంలో గ్రామానికి వచ్చారు. గ్రామస్తులందరూ కలిసి గ్రామానికి బస్ సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. శుక్రవారం ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్‌కు కుప్టి గ్రామస్తుల ఆధ్వర్యంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గ్రామానికి బస్ సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముధోల్ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద ప్రజలకు అందుబాటులో ఉండి వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చేసే బాధ్యత తనపైన ఉందని అన్నారు. అదే విధంగా త్వరలోనే కుప్టి గ్రామానికి బస్ సౌకర్యం కల్పించి, ప్రజలకు రవాణా వ్యవస్థ చేపట్టేలా కృషి చేస్తానని అన్నారు. మీరు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాయినాథ్, రాందాస్, కిషన్, రాజన్న, మోహన్, లింగం శ్రీనివాస లక్ష్మణ్, శ్రీనివాస్ ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-కడెం

దస్తురాబాద్ మండల కేంద్రానికి చెందిన యువకుడు నాగచైతన్య(16) ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతానికి గురి కాగా ఎడమ కాలు పూర్తిగా కోల్పోయాడు. అతని చికిత్సకు డాక్టర్లు రూ.10లక్షల వరకు అవుతుందని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మానవసేవే మాధవసేవ గ్రూప్ ఫౌండర్ శేట్‌పెల్లి మహేందర్ వారి గ్రూపు ద్వారా రూ.5వేలు ఆర్థిక సాయాన్ని తమ సభ్యులచే శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మానవసేవే మాధవసేవ సభ్యులు మాట్లాడుతూ నాగచైతన్య చికిత్సకు ఇంకా దాతలు ఎవరైనా ముందుకు వచ్చి అతని చికిత్సకు ఆర్థికంగా సహయ పడాలని కోరారు. అలాగే తమ గ్రూపు ద్వారా నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు అల్లంల పవన్, శివ, సాయి, రాకేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల అమలుకు ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-లక్ష్మణచాంద

కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు కృషి చేస్తోందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు వొద్నల రాజేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆదరించి కాంగ్రెస్‌ని అధికారంలోకి తీసుకు వచ్చిన రాష్ట్ర ప్రజల ఋణం తీర్చుకుంటామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కల సాకారం చేసిన కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా శనివారం నిర్మల్ ఆర్టీసీ డిపో నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం ప్రారంభం చేస్తున్నట్టు రాజేశ్వర్ తెలిపారు. ప్రతీ మహిళ తమ ఆధార్ కార్డు, ఏదైనా గుర్తింపు కార్డు, చూపించి ఉచితంగా బస్సులో ప్రయాణం చేయవచ్చని అన్నారు.

అనుమతులు లేకుండా పత్తి కొనుగోళ్లు చేయొద్దు



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

ఏజెన్సీ ప్రాంతాల్లో చట్టప్రకారం అనుమతి లేకుండా ఎటువంటి పత్తి కొనుగోళ్లు చేయరాదని ఆదివాసీ యువజన సంఘం నాయకులు ఆత్రం వినోద్ మాట్లాడుతూ శుక్రవారం కేంద్రంలోని కుమురం భీమ్ భవన్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలైన ఆదిలాబాద్ రూరల్ మండలంలోని ఏజెన్సీ గ్రామాల్లో కొందరు దళారులు అక్రమంగా ఎటువంటి లైసెన్స్ లేకుండా పత్తి కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ఆదివాసులను మోసం చేసి అతి తక్కువ ధరకే వారి దగ్గరనుంచి తీసుకొని అక్రమాలకు పాలుపడుతున్నారని అన్నారు. పత్తి కొనుగోలు చేస్తున్న దళారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సబంధిత అధికారులను కోరుతూ మరీ ఏజెన్సీ ప్రాంతాలలో చట్ట ప్రకారం ఎటువంటి కొనుగోళ్లు చేయరాదన్నారు. వెంటనే సంబంధిత అధికారులు, దళారులపై చర్యలు తీసుకొని వెంటనే వారి కొనుగోలు దుకాణాలను బంద్ చేయించాలని కోరుతున్నామని అన్నారు. ఆదివాసీ జిల్లా యువజన సంఘం డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కుంర అశోక్, పీడీఎస్‌యూ ఏర్మా జంగు, మెస్రం సుభాష్, సాయిరాం, భీంరావ్, నాగోరావ్, ప్రశాంత్, రాకేష్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకోవాలి

- డిగ్రీ కళాశాలల అసిస్టెంట్ సెక్రటరీ సోమనాథ్ శర్మ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

విద్యార్థులు తమ చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని గురుకుల డిగ్రీ కళాశాలల అసిస్టెంట్ సెక్రటరీ సోమనాథ్ శర్మ అన్నారు. శుక్రవారం ఆయన డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి, గురుకులాల సమన్వయాధికారి గంగాధర్‌తో కలిసి డిగ్రీ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు రెగ్యులర్ అకాడమిక్‌తో పాటుగా ఐఐటీ, సీఏటీ, జీఆర్ఈ, లాంటి ప్రత్యేక కోచింగ్ ఇస్తున్నామని అన్నారు. గిరిజన విద్య కోసం గురుకులం నిరంతరం ఒక కొత్త కార్యాచరణతో ముందుకు సాగుతుందని అన్నారు. అంతేకాకుండా ఉద్యోగ అవకాశాలు కల్పించే డేటా సైన్స్, మొబైల్ అప్లికేషన్ తదితర రంగాల్లో తమ అభిరుచులకు అనుగుణంగా లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని శ్రమించాలన్నారు. గురుకులం వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రతి గిరిజన డిగ్రీ కళాశాలలో పీజీ కోర్సులను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. జిల్లాలోని విద్యార్థులు ఈ సదవాకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ వేధిస్తున్నారని విద్యార్థులు, అధికారుల దృష్టికి తీసుకురావడంతో ప్రస్తుత ప్రిన్సిపాల్ దివ్యరానిని విధుల నుంచి తప్పించినట్లు తెలిపారు. విద్యార్థులు తమ చదువును నిర్లక్ష్యం చేయకుండా మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అందుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ, స్థానిక పీటీజీ ప్రిన్సిపాల్స్ రాజేంద్రప్రసాద్, సురేష్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-కడెం

లింగాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో 33కేవీ మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ సుమన్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కడెం, బెల్లాల్, లింగాపూర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

పత్తి, కంది పంటల దిగుబడుల్లో రైతులకు కన్నీళ్లే



వర్షానికి తడిసిన పత్తిపంట

నవతెలంగాణ-తాంసి

ఆరుగాలం కష్టపడి పంటలు పండించిన రైతులకు కన్నీళ్లు తప్పడం లేదు. మిచౌంగ్ తుఫాన్‌తో వాతావరణంలోని ఏర్పడిన మార్పులతో పంటలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. దీంతో పంటల దిగుబడి తగ్గి రైతు నష్టాల ఊబిలోకి నెట్టివేయబడుతున్నాడు. తాంసి మండలంలో 17.171 ఎకరాల్లో సాగుభూమి ఉండగా 14.599 ఎకరాల్లో పత్తి పంట సాగవుతోంది. సోయా 1.399 ఎకరాల్లో సాగవుతోంది. భీంపూర్ మండలంలో 30.309 ఎకరాల సాగుభూమి ఉండగా, 25.690 ఎకరాల్లో పత్తి, 3.369 ఎకరాల్లో కంది సాగవుతోంది. తుఫాను కారణంగా రైతులు పండించిన పత్తి, కంది పంటల దిగుబడి రాక రైతులకు అపార నష్టమే మిగిల్చింది. పంటలు వేసుకొనే సమయంలో వర్షాలు సమృద్ధిగా కురియడంతో పంటలు బాగానే మొలకెత్తాయి. అడప దడపా పంటలకు అనుకూలంగా వానలు కురియడంతో రైతుల కండ్లలో ఆనందం వెల్లివిరిసింది. సెప్టెంబర్, అక్టోబర్, మాసంలో వర్షాలు అధికంగా కురిసినప్పటికీ పంటలకు అంతగా నష్టం కలగలేదు. కాని గత వారం రోజులుగా తుఫాను కారణంగా వర్షంతో పాటు పొగ మంచు కారణంగా చేతికందిన పత్తి పంట పూర్తిగా నల్లబడిపోయింది. కంది పంట పూత దశలో ఉన్నది. కంది పంట పొగమంచు కారణంగా పూత పూర్తిగా రాలిపోయి పురుగుల బెడద అధికంగా కావడంతో కంది పంట పూర్తిగా నష్టం వాటిల్లుతోంది. చేతికి అందిన పంటలు వాతావరణం కారణంగా నష్టం వాటిల్లడంతో రైతులు ఏమి చేయని స్థితిలో దిగాలుగా ఉంటున్నారు. కనీసం పంటలకు పెట్టిన దిగుబడి అయిన చేతికి వస్తుందో రాదో అని రైతులు ఆందోళన చెందుతున్నారు.

పత్తి, కంది దిగుబడి తగ్గింది

నేను 15 ఎకరాల్లో పత్తి, కంది పంట వేశాను. ఎకరాకు దాదాపుగా రూ.25 వేల నుంచి 30 వేల వరకు ఖర్చు చేశాను. మొదట పత్తి తీయగా ఎకరాకు నాలుగు క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. మరోసారి పత్తి తీసే సమయంలో తుఫాను రావడంతో చేనులో ఉన్న పత్తి పూర్తిగా తడిసి నల్లబడి పోయింది కూలీలు కూడా దొరకడం లేదు. కంది పంట ఆశాజనకంగా ఉన్న సమయంలో పొగ మంచు కారణంగా పూత ఖాత పూర్తిగా రాలిపోయింది. చేతికి అందిన పంటలు వాతావరణం కారణంగా నష్టం వచ్చింది. ఎకరాకు ఆరు క్వింటాళ్లు కూడా పడే పరిస్థితి లేదు.



సోమ మహేందర్ రెడ్డి, రైతు తాంసి

అడవి పందుల దాడిలో పత్తి పంట నష్టం

నవతెలంగాణ-తలమడుగు

అతివృష్టి, అనావృష్టి, గింజలు మందులు పెరిగిన అధిక ధరలతో రైతులు రాత్రింబవళ్లు కష్టపడి సాగు చేసిన పంటలను అడవి పందులు దాడి చేసి పత్తి పంటను పూర్తిగా ధ్వంసం చేసినట్టు పల్సి(బి) తండ గ్రామానికి చెందిన రైతు అంగూర్ ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల కింద అడవి పందులు ఆరు ఎకరాల్లో పత్తి పంట వేయగా రాత్రుల్లో అడవి పందులు చొరబడి పత్తిని విరిచి వేయడం పత్తితో పాటు పూత, కాయలు నేల రాలుతున్నాయని అన్నారు. పత్తి చేతికొచ్చే దశలోనే లక్షలాది రూపాయల పత్తి పంట నష్టపోయినట్లు తెలిపారు. ఇటు వాతావరణం అనుకూలించక పోవడం ఎరువులు, విత్తనాల అధిక ధరలు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక ప్రతి ఏటా ఆర్థికంగా నష్టపోతున్నామని తెలిపారు. అడవి జంతువుల వల్ల ప్రతి సంవత్సరం పంట నష్టపోతున్నట్లు తెలిపారు. అడవి పందుల దాడిలో నష్టపోయిన పత్తి పంటను అటవీ శాఖ బీట్ అధికారినీ స్వయంగా తీసుకెళ్లి పత్తి పంటను పరిశీలించారు. చేతికొచ్చేదశలోనే కండ్ల ముందే పత్తి పంట పూర్తిగా ధ్వంసం కావడంతో అప్పులన్నీ ఎలా తీర్చాలని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం నష్టపోయిన పత్తి పంట నష్టపరిహారాన్ని సంబంధిత శాఖ అధికారులు అందించారు. పేద రైతుకు ఆర్థికంగా న్యాయం చేయాలని కోరుతున్నారు.



అడవిపందుల కారణంగా నష్టపోయిన పత్తిపంటను పరిశీలిస్తున్న అటవీ అధికారి

నేటి నుంచి మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం

- మధ్యాహ్నం రెండు గంటల నుండి అమలు
- తెలంగాణలో ఎక్కడికైనా ప్రయాణించొచ్చు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం తాను ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగానే శనివారం నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణించేలా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆర్టీసీని ఆదేశించనుంది. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని చెప్పింది. సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా ఈ నిర్ణయాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆరు డిపోలు ఉన్నాయి. శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు ఈ సౌకర్యం ప్రారంభం కానున్నట్లు ఉమ్మడి జిల్లా ఆర్టీసీ ఆర్ఎం సొలొమాన్ తెలిపారు. తెలంగాణలో ఉన్న ప్రజలు 33 జిల్లాలో ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపారు. దీనికి సంబంధించి విధివిధానాలు ఇంకా రూపొందించలేదని, ప్రస్తుతానికి అమలు చేయడం జరుగుతుందని, అమలులో ఏమైనా సమస్యలు ఏర్పడితే పరిశీలిస్తామన్నారు. మహిళలు ఉచితంగా ప్రయాణించడం కోసం ఆధార్ కార్డును, ఏదైనా గుర్తింపు కార్డును చూపించాల్సి ఉంటుందని తెలిపారు.

డబ్బు ఆదా అవుతుంది

ఉట్నూర్ నుంచి విధుల నిర్వహణ నిమిత్తం ప్రతినిత్యం ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి ఆర్టీసీ బస్‌లో రాకపోకలు సాగిస్తుంటాను. ప్రతి నిత్యం బస్‌లో రావడం వెళ్లడంతో నెలకు సుమారుగా రూ.3వేలకు పైగా ఖర్చు అవుతుంది. నూతన ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం వెసులుబాటు కల్పించడంతో ఆ డబ్బు ఆదా అవుతుంది. మధ్య తరగతిలో ఉన్న మాకు ఆ డబ్బు చాలా ఉపయోగపడుతుంది. మహిళల కోసం ప్రభుత్వం ఈ సౌకర్యం చేపట్టడంతో ధన్యవాదాలు తెలుపుతున్నాను.



వినోద, ఉట్నూర్, ఉద్యోగి

రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణించొచ్చు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆరు బస్ డిపోలు ఉన్నాయి. ఈ డిపోల నుంచి ప్రయాణించే మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చు. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులో ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుంది. దీనికి సంబంధించిన మార్గదర్శకాలు వచ్చాయి. నేడు మధ్యాహ్నం రెండు గంటలకు ఈ మహిళ పథకం అమలు కానుంది.



ఆర్టీసీ ఆర్ఎం సొలొమాన్

పేద కుటుంబాలకు చాలా మేలు

కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలో మహిళలకు ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించే గ్యారంటీ ఆనందంగా ఉంది. ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే బస్ చార్జీలు మధ్య తరగతి కుటుంబంపై భారంగా ఉండేది. ఈ పథకం ద్వారా పేద కుటుంబీకులకు మేలు జరుగుతుంది. దూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికి చదువుల కోసం వచ్చే విద్యార్థినులకు ఈ సౌకర్యం చాలా ఉపయోగపడుతుంది. నూతన ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్ కోసం ఏమైనా ప్రణాళికలు చేస్తుందని ఆశిస్తున్నాము.



జి.కళ్యాణి, విద్యార్థిని, ఆదిలాబాద్

రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు ఆపాలి

నవతెలంగాణ-తలమడుగు

మండల కేంద్రానికి సమీపంలోని 23వ గేటు వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని ఆపాలంటూ గ్రామస్తులు, రైతులు శుక్రవారం సమావేశమై గ్రామ సభలో తీర్మానించారు. ఉండం, ఖోడద్ గ్రామాల వద్ద నిర్మించిన అండర్ బ్రిడ్జలలో అధికంగా నీరు నిలువ ఉండటంతో రైతులు కూలీలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఖోడద్ గ్రామ సమీపంలోని రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించగా అదే గ్రామానికి చెందిన రైతు గత రెండు సంవత్సరాల క్రితం ఎద్దుల బండితో అండ్ బ్రిడ్జి నీటి నుంచి వెళుతుండగా ఎద్దులతో పాటు ఎడ్ల బండి మునిగిపోవడంతో రైతు ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకున్నాడు. అండర్ బ్రిడ్జి నిర్మాణాల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయని ఉద్యేశంతో బ్రిడ్జి నిర్మించవద్దని రైతులు గ్రామస్తులు తీర్మానించారు. ఈ గ్రామసభలో సర్పంచ్ కళ్లెం కరుణాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ సత్యపాల్, గ్రామస్తులు వెంకన్న, ఊశన్న, నర్సారెడ్డి, రమాకాంత్, ఆనంద్ ఉన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ కళ్లెం కరుణాకర్‌రెడ్డి

గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలి

- ప్రత్యేకాధికారి శ్యామ్ రావు రాథోడ్



నవతెలంగాణ-లక్ష్మణచాంద

గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో నడిపించేలా కృషి చేయాలని ప్రత్యేకాధికారి శ్యామ్ రావు రాథోడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామ్‌రావు రాథోడ్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. పన్ను వసూలులో 100 శాతం అదిగమించి అభివృద్ధిలో ప్రజలు అందరూ భాగస్వాములు అయ్యేలా చూడాలని తెలిపారు. నర్సరీలలో మొక్కల సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలు గురించి వివరించారు. వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించి, త్వరితగతిన కొనుగోళ్ల పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని వివరించారు. గ్రామాల్లో పరిశుభ్రత, స్వచ్ఛత గురించి ప్రత్యేక దృష్టి కేంద్రికరించాలని సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శేఖర్, ఎంపీఓ నసీరుద్దీన్, ఏపీఓ ప్రమీల, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన అంగన్‌వాడీలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ నూతన ఎమ్మెల్యే పాయల శంకర్‌ను తన నివాసంలో శుక్రవారం అంగన్‌వాడీ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ యూనియన్ అధ్యక్షురాలు రాధ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి అభినందించారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో పలు అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఉన్నారు.

ప్రముఖ పుణ్యక్షేత్రంగా శ్రీశిఖర్ కైలాష్ టెక్డి

నవతెలంగాణ-బోథ్

మండలంలోని నిగ్ని గ్రామ సమీపంలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ శిఖర్ కైలాష్ టేక్డి ఆలయాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ వార్షికోత్సవంలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షులు మాజీ సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని పూజలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీకృష్ణ హాస్పిటల్ డా.క్రాంతి కుమార్ అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలి

- డీఎల్ఎస్ఏ చైర్మెన్ ఎంవీ రమేష్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఈ నెల 30న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి ఎక్కువ రాజీ కేసులు వచ్చేలా చూడాలని దానిని విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్ ఎంవీ రమేష్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని కోర్టు హాల్‌లో పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30న లోక్‌అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. దీనికి ఎక్కువగా రాజీ కేసులు వచ్చేలా చూడాలన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగు క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, ప్రి లిటిగేషన్ కేసులు, బ్యాంకు, ఎలక్ట్రిసిటీ, భూతగాదా కేసులు, వివాహ, కుటుంబ తగాదాల కేసులు, మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు, చిట్ ఫండ్, చెక్ బౌన్స్ కేసులు, ఇతర రాజీపడదగు కేసులను పరిష్కరించ బడునని అన్నారు. కక్షిదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జ్ యువరాజ్, డీఎస్పీలు వెంకటరమణ, సీఐ శ్రీనివాస్, నరేందర్ పాల్గొన్నారు.

జవాన్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-రెబ్బెన

మండలంలోని నంబాల గ్రామానికి చెందిన ఇంగు వెంకటేష్(32) వెస్ట్ బెంగాల్ సీఐఎస్ఎఫ్ జవాన్‌గా యూనిట్‌లో విధులు నిర్వహిస్తూ కొద్ది రోజుల కింద అకస్మాత్తుగా గుండె పోటుతో మరణించాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. తన తోటి ఆదిలాబాద్ జిల్లా సీఐఎస్ఎఫ్ జవాన్‌లు తెలుసుకొని వారి గ్రూప్ ద్వారా ఇంగు వెంకటేష్ జవాన్ కుటుంబానికి తమవంతుగా రూ.17వేల 500 ఆర్థిక సాయం అందజేశారు. జవాన్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం కూడా సహకారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు కోరారు. ఇందులో జవాన్‌లు జర్పుల నరేష్, గోగర్ల బీమాశంకర్, మిత్రులు పాల్గొన్నారు.